## నూతన కార్యవర్గం

## VISAKHAPATNAM CENTRE

| | | |
|---|---|---|
| L.V.R.Murthy, | Hony. President , | 9490753474, |
| K. Heme Sundar, | Hony. Vice President, | 9866095473 |
| Ch. Vijaya Lakshmi, | Hony. Secretary, | 9849859264 |
| R.M.Raju, | Hony. Joint Secretary, | 9849708243 |
| P.Madhuri. | Hony. Treasurer, | 9397071609 |
| P. Satish, | Hony. Auditor, | 9052506188 |
| KVRatnam | Exe. Com. Member | 9440403429 |
| T.D.S Murthy | Exe. Com. Member | 0891-2504043 |
| M. Hari Meher | Exe. Com. Member | 9246625646 |
| V.Nageshwara Rao | Exe. Com. Member | 9948281785 |
| P.Kameshwara Rao | Exe. Com. Member | 0891-2535587 |
| V. Bhavani | Exe. Com. Member | 9912917519 |
| B. Sarala | Exe. Com. Member | 9885069324 |

## రేవిడి బాబా సెంటర్ తృతీయ వార్షికోత్సవం

విశాఖపట్నానికి సమీపంలోని రేవిడి గ్రామంలో 23.05.2010 నూతన బాబా ప్రార్ధనా మందిర ప్రారంభోత్సవం, సెంటర్ 3వ వార్షికోత్సవం సందర్భంగా బాబా సహవాస్ కార్యక్రమం ఉదయం 6 నుండి మధ్యాహ్నం వరకూ ఏర్పాటు చేసినట్లు స్థానిక బాబా ప్రేమికులు  శ్రీమతి & శ్రీ మంత్రి ప్రగడ బాలసరస్వతి, సత్య బాపిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ బి.రామక్రిష్ణయ్య శ్రీ మెహెర్ ప్రసాద్‌రాజు హాజరవుతున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9491035288, 8008100099 సంప్రదించగలరు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310   Postal Concession: R&D/ RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 9   సంచిక: 01   హైదరాబాద్   2010 మే   పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com**   వార్షిక సభ్యత్వం : రూ.100/-



# Young Adult Sahavas

**June 23-28**

మెహెరాబాద్‌లో Young Adult Sahavas June 23-28 దాకా నిర్వహిస్తున్నట్లు బాబా ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

బాబా ప్రేమికులు ఉత్సాహం గలవారు 19-35 సంవత్సరాల వయస్సు మధ్యగల వారందరూ తప్పక పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు www.anbppct.org/ events/ sahavas.php సందర్శించగలరు.

# మెహెరస్థాన్ ధర్మశాల, కొవ్వూరు

మెహెర్‌స్థాన్ ధర్మశాల, కొవ్వూరు వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు ఒకటో తేదీన (ఆదివారం) ఉదయం 7.30 నుండి సా॥ 5.30 వరకూ ప్రేమికుల ప్రత్యేక సహవాస్ ఏర్పాటు చేసినట్లు శ్రీ వై.ఎస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరి , శ్రీమతి షీలా డేవిడ్ ఫెన్‌స్టర్, శ్రీ రమేష్ జంగ్లే (మెహెరాబాద్), శ్రీ యం.బి.ఖండాలే (మెహెరాబాద్), శ్రీ ప్రభు పోఫలీ, కళ్యాణ్, (మహరాష్ట్ర), శ్రీ ఉజ్జంకర్ గురూజీ, (ఆర్వీ) మహారాష్ట్ర., శ్రీ జిల్-పిల్-వార్ మాధవరావు (మెహెర్‌బాద్), శ్రీ మానిక్ ఉబాలే (నాగపూర్), శ్రీ కె.హెచ్.కె. ప్రసాద్/ శ్రీమతి కె.శారద (హైదరాబాద్) తదితరులు పాల్గొంటారని తెలిపారు. శ్రీ బి.రామక్రిష్ణయ్య, కార్యక్రమ నిర్వహణ చేపడతారని అన్నారు.

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841,** శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- **94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

# విజ్ఞప్తి

మెహెర్‌బాబా పత్రికకు వార్షిక చందా రూ. 100/- లేదా జీవిత సభ్యత్వం రూ. 1000/- చెల్లించండి. పత్రిక పురోభివృద్ధికి సహకరించండి. మా అడ్రస్సు ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ , సికింద్రాబాద్-500 087 ఫోన్: 99595-53218





## బాబా సందేశం

**ఓ సందర్భంలో మెహెర్‌బాబా తన మండలివారిని ఓ ప్రశ్న అడిగారు.**

**ఈ ప్రపంచంలో కల్లా అతి భయంకరమైన జైలు ఎక్కడుందని అడిగారు.**

**మండలి వారు వారికి తెలిసినట్లు జవాబు చెప్పారు. ఎరవాడ జైలు (పూనే), అహమ్మద్‌నగర్‌లోని విశాపూర్ జైలు, ఇలా వారికి తెలిసినది చెప్పారు.**

**బాబా పక పకా నవ్వారు. ప్రపంచంలో కల్లా అతి భయంకరమైన జైలు మానవశరీరమేనని బాబా అన్నారు.**

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. డా॥ బాబూ రాజేంద్ర ప్రసాద్ | 6-9 |
| 3. బిలాస్‌పూర్ రామారావు | 10-14 |
| 4. పుస్తక సమీక్ష | |
| న మే భక్తః ప్రణశ్యతి | 15-17 |
| 5. మా మాటలు | 18-19 |
| 6 లార్డ్‌మెహెర్ | 20-26 |
| 7. సంస్కారములు | 28-34 |
| 8. బాటసారులు | 36-37 |
| 9. జీవిత సభ్యులు | 38 |


## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

## జూలై 10 మౌన వార్షికోత్సవం

జూలై 10 మెహెర్‌బాబా మౌనవార్షికోత్సవ సందర్భంగా మెహెరాబాద్ లోని ఆంధ్రా రెస్టుహౌస్‌లో వసతి కోరుకునే జీవిత సభ్యులు జూన్ 10 లోగా తమ వివరాలు ముందుగా పంపుకుని భోజన, వసతి కోసం తగిన రిజర్వేషన్ ఏర్పాట్లు చేసుకోవల్సిందిగా శ్రీ వై.యస్.ఎస్. రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## జూన్ 27 జూబ్లిలో 'చర్చా గోష్ఠి'

మెహెర్‌బాబా ప్రవచనాలు **సంస్కారాలు - అవగాహన అనే** అంశంపై కంప్యూటర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చర్చా గోష్ఠి - 2010 జూన్ 27, ఆదివారం, ఉదయం 9.30 నుండి 4.30 దాకా ఏర్పాటు చేసినట్లు కార్యనిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గత అవతార కాలాలలో కంటే ఈ అవతారకాలంలో సంస్కారాలు గురించి మెహెర్‌బాబా ఎంతో వివరంగా తన ప్రవచనాలలో వివరించారు.

కాగా, ఈ అంశంపై ప్రత్యేకంగా విశేష కృషి చేసిన శ్రీ రాజేంద్ర మెహెర్, హైదరాబాద్, ఈ చర్చా గోష్ఠిలో సంస్కారాలు గురించి సాధికారంగా వివరించనున్నారు. ఆ దరిమిలా ఆహూతుల ప్రశ్నలకు ఆయన తగిన సమాధానాలు ఇస్తారు.

అవకాశం ఉన్నవారు తప్పక ఈ కార్యక్రమానికి హాజరుకావల్సిందిగా నిర్వాహకులు కోరారు.

## వర్నిలో ప్రేమిక సహవాస్

వర్ని బాబా సెంటర్ 7వ వార్షికోత్సవం సందర్భంగా 2010 జూన్ 13న ఉ. 9 నుండి 1.30 దాకా ప్రత్యేక ప్రేమిక సహవాస్ ఏర్పాటుచేసినట్లు శ్రీ జనార్ధనరావు తెలిపారు.

## ఎస్.ఎమ్.ఎస్

ఇది మొబైల్ సమాచార యుగం కదా ! మీ బాబా సెంటర్ సమాచారం, సహవాస్ ఏర్పాటు, మీ పోస్టలు అడ్రస్సులో మార్పులు - మరేదైనా సరే క్లుప్తంగా, మాకు ఎస్.ఎమ్.ఎస్ పంపండి. మా మొబైల్ నంబరు 995 955 3218. అలాగే, మా ఈ-మెయిల్ krishnanandm@yahoo.com తగిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంపండి.





సంపాదకీయం

# సంపుటి 10

గత తొమ్మిది సంవత్సరాలుగా మెహెర్‌బాబా మాస పత్రికను క్రమం తప్పకుండా నిరాడంబరంగా ప్రచురించి, ఠంచన్‌గా ప్రతి నెలా 19వ తేదీ 12 గంటలకల్లా పోస్టలు బట్వాడాకు అందజేస్తున్నాం. నేటితో పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం.

ఈ సంపాదకీయం రాసేటప్పుడు 1962 నవంబరు 3న పూనేలో జరిగిన East West Gathering సమావేశంలో బాబా వారిచ్చిన ఈ సందేశం మా కంటబడింది. ఇంగ్లీషులోని ఆ సందేశం ఇలా వుంది.

My work is your opportunity. But when you allow yourself to intervene between you and My work, you are allowing the work to take you away from Me.

When you put My work before yourself, the work will go right, although not necessarily smoothly.

And when the work does not go right, it means you have put yourself between it and its accomplishment". .... MEHER BABA.

అవతార్ మెహెర్‌బాబాకు అంకితమైన మాసపత్రికగా ప్రకటించుకున్న మీ (మా) మెహెర్‌బాబా పత్రిక, అవతారుని సందేశానుసారం నడుచుకోవాలన్నది మా ఆశయం లక్ష్యమూను. ఐతే, పాఠకుల కూడా తమ మనస్సులోని మాట చెబితే బాగుంటుంది. మీ మాటలు, అభిప్రాయాలు, సూచనలను వినమ్రంగా కోరుతున్నాం. పాఠకుల అభిప్రాయం, సలహాలు, ప్రస్తుతాంశంలో అత్యవసరం. అలాగే మాస పత్రికకు మీ ఎరుకలోగల బాబా ప్రేమికులను సభ్యులుగా చేర్పించండి. ఒకని సభ్యత్వం పది సహవాస్‌లు ఏర్పాటుతో సమానం.

❋❋❋

**దశమ సంపుటి కానుక...** మెహెర్‌బాబాను సాక్షాత్తూ ఈ యుగావతారునిగా నమ్మి తరించిన బాబా భక్తులు ఎందరో ఉన్నారు. అందరి గురించి కాకున్నా ఓ 50 మంది గురించి సంక్షిప్తంగానూ, అదే సమయంలో సమగ్రంగానూ వారి జీవన రేఖా చిత్రాలను, బాబా సేవలో వారు సేద తీరిన వైనాన్ని ఉటంకిస్తూ 320 పేజీల గ్రంథం- 'న మే భక్తః ప్రణశ్యతి' శీర్షికతో అందంగా ప్రచురించి మే నెల చివరి వారంలో బాబా ప్రేమికులకు పత్రిక దశమ సంపుటి కానుకగా అందజేస్తున్నాం. దయచేసి పరిశీలించండి. ఈ పుస్తకాన్ని తప్పక చదవవలిసింది. ❋

ఆనాటి విషయాలు

# భారత తొలి రాష్ట్రపతి

# డా॥ బాబూ రాజేంద్రప్రసాద్



భారత రాష్ట్రపతి కార్యాలయంలో ఉన్నతాధికారిగా పనిచేసిన బాబా ప్రేమికుడు– W.D. క్రైన్, న్యూ ఢిల్లీ– 1940వ దశాబ్దం నుండి మెహెర్‌బాబాతో తనకు గల అనుబంధాన్ని– అనుభవాలను **మై లైఫ్ విత్ మెహెర్‌బాబా** అనే స్వీయరచన గ్రంథంలో చాలా వివరంగా అనేక ఆసక్తికర అరుదైన – విషయాలు తెలియజేశారు.

అధికారరీత్యా, ఢిల్లీలోని రాష్ట్రపతి ఎస్టేట్స్‌లో ఒక విశాల భవనంలో శ్రీ W.D. క్రైన్ నివాసమున్నారు. మెహెర్‌బాబా ఢిల్లీ ఎప్పుడు వచ్చినా శ్రీ క్రైన్ గారి బంగళాలోనే బస చేశేవారు. శ్రీ క్రైన్ దంపతులు ఈ బంగళాలో బాబా కోసం ఒక ప్రత్యేక గదిని కేటాయించారు.

1950వ దశకంలో వో యధార్థ సంఘటన గురించి తన స్వీయరచనలో శ్రీ క్రైన్ ఇలా తెలియజేశారు.

ఇది భారత తొలి రాష్ట్రపతి డా॥ బాబూ రాజేంద్రప్రసాద్‌కు సంబందించింది.

ఇకపై ఈ విషయాలను శ్రీ క్రైన్ గారి మాటల్లోనే పరిశీలించండి.

❀❀❀

“నన్ను స్మరించుకునే వారికి నేను ఎల్లవేళలా చేరువగానే ఉంటానని మెహెర్‌బాబా తన ప్రేమికులకు పలుమార్లు ప్రకటించారు. డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ గారి విషయంలో బాబా వారి సందేశం తు.చ తప్పక అమలయిందని నా నమ్మకం, అని శ్రీ క్రైన్ వివరించారు. ఇందుకు సంబంధించి నా సమక్షంలో ఈ రెండు సంఘటనలు జరిగాయి.





1. అప్పట్లో నేను విశ్రాంతి తీసుకోవడానికై సెలవుపై రిషీకేష్ వెళ్ళాను. ఒక రోజున భారత రాష్ట్రపతి తీవ్ర అనారోగ్యంతో వున్నారు. కాబట్టి తక్షణం బయల్దేరి రమ్మనమని నాకు టెలిగ్రాం పంపారు. రాష్ట్రపతి గారిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు.

అధికారరీత్యానే కాకుండా నాకు రాష్ట్రపతి గారి కుటుంబ సభ్యులతో మంచి స్నేహం వుండింది. వారి చిన్నబ్బాయి ధనుంజయ ప్రసాద్, నాతో చాలా చనువుగా ఉంటాడు. మేం యిద్దరం షాపింగ్‌కు కూడా కలిసి వెళ్ళేవాళ్ళం. మా యింటికి అతను తరచు వచ్చేవాడు. తండ్రి ఆరోగ్యం బాగాలేకపోవడంతో నన్ను వెంటనే బయల్దేరి రావాలని ధనుంజయ ప్రసాద్ టెలిగ్రాం యిప్పించాడు. బాబాను ప్రార్థించుకుంటూ ఆయన త్వరగా కోలుకోవాలని బాబాకు ప్రార్థించి, హుటాహుటిన రిషీకేష్ నుంచి బయల్దేరి ఢిల్లీ వచ్చాను. ఆలావస్తూనే నేరుగా నేను రాష్ట్రపతి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్ళాను. ఆసుపత్రిలోని ఇంటెన్సివ్‌కేర్ గదిలో రాష్ట్రపతి వున్నారని తెలుసుకుని అక్కడకు వెళ్ళాను. ‘బాబూజీ’ నన్ను చూస్తూనే ‘వచ్చేశావా ? ‘ఆప్ ఆ గయే’ అన్నట్లు చిరునవ్వుతో పలకరించారు. ఆ సమయంలో ఆయన్ని ఆలింగనం చేసుకోవాలనిపించింది. కానీ, అధికార లాంఛన విధానాలు అడ్డొచ్చాయి. నేనొక్కటే మాట సూటిగా ఆయనతో అన్నాను. “Let us go back to Rashtrapathi Bhavan” అన్నాను.

ఆయన వెంటనే అందుకు అంగీకరించారు.

అదే సమయంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆయన్ని పరామర్శించేందుకు అక్కడకు వచ్చారు.

ప్రధానిని మరోమాట మాట్లాడనీయకుండా– మేం రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళిపోతాం– అని బాబూజీ గంభీరంగా అన్నారు.

పండిట్ నెహ్రూ నా ఎదుట తిరిగి వైద్యుల అభిప్రాయం అడగలేదు. పండిట్ నెహ్రూ నన్ను ఎంతో అభిమానంతో చూసేవారు.

ఆ దరిమలా మేం రాష్ట్రపతి భవన్‌కు చేరాం.

తిరిగి డా॥ బాబూ రాజేంద్ర ప్రసాద్‌జీకి చాలాకాలం ఎలాంటి సుస్తీ చేయలేదు. Baba had done all this. బాబానే యిదంతా ఇలా జరిపించాడని, నా ప్రార్థన అవతారుడు ఆలకించాడని నాకనిపించిందని శ్రీ క్రైన్ వివరించారు.

**2.** మరో సంఘటన గురించి శ్రీ క్రైన్– ఇలా తెలియజేశారు.

భారత రాష్ట్రపతి ఈ దఫా మెహెర్‌బాబాను దర్శించు కోవాలనుకున్నారు.

ముంబాయి మీదుగా రాజస్థాన్ రాష్ట్రానికి రాష్ట్రపతి పర్యటన ఖరారయింది. ముంబాయిలో రాష్ట్రపతి - ఒకటిన్నర రోజులు బస చేశ్తారు. ఆ కొద్దిపాటి సమయంలో కూడా అనేక అధికార కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఐతే రాష్ట్రపతి ముంబాయిలో ఉండే సమయంలో మెహెర్‌బాబా కనుక ముంబాయిలోకానీ, ముంబాయికి దగ్గరలో కానీ ఉండేలాగయితే, తాను స్వయంగా బాబాని దర్శించుకోవాలని ఆయన భావించారు.

ఇందుకోసం ముందుగానే ముంబాయికి వెళ్ళమని నన్ను ఆయన ఆదేశించారు. నేను ముంబాయికి చేరుకుని, పోలీసు అధికారుల సహాయంతో ముంబాయిలో బాబా విడిది చేసే నారిమన్ దాదా ఛాంజీ ఇంటికి ఫోన్ చేశాను. కానీ ఫోన్‌లో ఎంత సేపటికీ సమాధానం దొరకకపోవడంతో నేరుగా నారిమన్ ఇంటికి ఒక పోలీసు అధికారి వెళ్ళి వాకబు చేసే ఏర్పాటు చేశాను.

ఏతావాతా తెలిసిందేమంటే అప్పట్లో మెహెర్‌బాబా అహ్మద్‌నగర్‌లో ఉన్నారు. నారిమన్ కూడా 'నగర్'లో బాబాతోనే ఉన్నారు.

నారిమన్ ఇంట్లోని పనిమనిషి- పెద్దగా చదువుకోలేదు- ఫోన్ ఎత్తి సమాధానం చెప్పడం చేతకాక ఫోన్ ఎత్తలేదని తెలిసింది.

రాష్ట్రపతి ముంబాయికి విచ్చేశాక ఈ విషయాలన్నీ తెలియజేశాను.

అహ్మద్‌నగర్‌కు రాష్ట్రపతి పర్యటన విషయమై, ఒకటి తగిన సమయంలేదు.

మరోమాట ఏమంటే- స్థానిక పోలీసు అధికారులు అంత తక్కువ సమయంలో సెక్యూరిటీ ఏర్పాటు చేయడం కష్టమన్నారు.

ఆ మాదిరిగా డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ బాబావారిని దర్శించుకోవాలనుకున్నా ఆనాడు సాధ్యమవలేదు.

ఆ తర్వాత - చాలా రోజులకు - మెహెర్‌బాబా వారి దర్శనం కోసం ఏర్పాటు చేయమంటారా? అని నేను బాబూజీని అడిగాను.

అందుకు రాష్ట్రపతి నిండుగా నవ్వుతూ **'H O GAYA'**

**"It is not necessary now, I have it"** అని స్పష్టంగా నాతో అన్నారు.

నాకు మెహెర్‌బాబా దర్శనం లభించింది. ప్రత్యేకంగా ఎలాంటి దర్శన ఏర్పాట్లు ప్రస్తుతం అవసరం లేదని రాష్ట్రపతి నాతో అన్నారు. అవతారుని లీలలు అత్యద్భుతంగా వుంటాయి కదా అనిపించింది నాకు.





## బాబా నవజీవనం

బాబా నవజీవనంలో వున్నారు. 1950 మే 23న బాబా డెహ్రాడూన్ నుంచి ఢిల్లీ వచ్చారు. బాబాతో పాటు సో. ఏరుచ్, మరో యిద్దరు మండలి సభ్యులు నేరుగా ఢిల్లీలోని మా రాష్ట్రపతి ఎస్టేట్స్‌కు విచ్చేశారు.

నా భార్య పేరు ప్రభ. ఆమె బాబా కోసం అన్నం- పప్పు తయ్యారు చేసింది. అలాగే, ప్రత్యేకంగా, బాబా ఇష్టపడే మలై స్వీటు తయారు చేసింది. బాబా కేవలం కొద్దిగా అన్నం- పప్పు- తీసుకున్నారు. 'మలై'- స్వీటుని మాత్రం ముట్టలేదు. భోజనం పూర్తయ్యాక- భోజనం ఖరీదుగా రెండు అణాలు నాకు అందజేసారు. నవజీవనంలో ఎవరి ఇంట్లోనూ ఉచితంగా భోజనం చేయకూడదన్నది నియమం కదా !!

ఐతే- మలై స్వీటు నీకు చాలా ఇష్టం కదా, ఆ స్వీటు కూడా తీసుకోమని- మేం కోరితే- బాబా ఏమన్నారో తెలుసాండి. నిజమే! మలై అంటే నాకు ప్రాణం. కానీ, మలైని తింటే, అందుకు చెల్లించాల్సిన డబ్బు నా దగ్గర లేదని క్లుప్తంగా అన్నారు.

ఈ మాటలు విని నేను, నా భార్య ప్రభ అవాక్కయ్యాం. ప్రియతమ మెహెర్‌బాబా–The king of kings our dear Baba presented Himself to be so helpless and pennyless అని ఆశ్చర్యపడ్డాం.

బాబాతో వారి అనేక అనుభవాలు- అనుభూతులు శ్రీ కైన్ తన స్వీయరచనలో ఎంతో రసవత్తరంగా వివరించారు. నాటి పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రులు, ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, న్యాయనిపుణులు , మరెందరో ఉన్నతాధికారులు అవతారుని కార్యక్రమాలలో పాల్గొన్న వైనం ఈ గ్రంథంలో ఎంతో చక్కగా, వివరంగా వివరించారు. వీలుచిక్కితే ఈ గ్రంథాన్ని ఆసాంతం చదివే ప్రయత్నం చేయండి.

## మల్కిపురంలో బాబా సహవాస్

మల్కిపురంలో బాబా ప్రేమిక సహవాస్ మే 8న శ్రీ మూలాస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. శ్రీ ఆర్. బాణేశ్వరరావు (విశాఖ) కార్యక్రమాన్ని రసవత్తరంగా నిర్వహించారు. శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ యస్.వి.ప్రసాద రాజు, శ్రీమతి జి. సుబ్బలక్ష్మి, శ్రీ నోరి హనుమంతరావు, శ్రీ పేర్రాజు, తదితరులు అవతారుని సందేశాలపై ప్రసంగించారు. స్థానికంగా శ్రీ ప్రసాదరావు, శ్రీ మల్కిపురం రామారావు విచ్చేసిన బాబా ప్రేమికులందరికి తగిన భోజన వసతి కార్యక్రమాలు చక్కగా ఏర్పాటు చేశారు.

– సంచారి

**యదార్థం**

# బిలాస్‌పూర్ రామారావ్



*బి.క్రిష్ణయ్య, సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (రిటైర్డ్), హైదరాబాద్*

బాబా ప్రేమికులందరికీ బిలాస్‌పూర్ రామారావు గారు (మెహెరాబాద్) సుపరిచితులు. తెలుగు స్తోత్రీయ బ్రాహ్మణుడాయన. వాడ్రేవ్ వారు. ఐతే ఉద్యోగరీత్యా బిలాస్‌పూర్‌లో ఎక్కువకాలం వుండటంతో ఆయన్ని బాబా మండలి సభ్యులతో సహా అందరూ వాడ్రేవ్‌ని మరచిపోయి బిలాస్‌పూర్ రామారావుగానే పిలుస్తున్నారు. ఎప్పుడూ చిరునవ్వుతో మెహెర్‌బాబా గురించి అనేక విషయాలు అనర్గళంగా చెబుతూ మెహెరాబాద్‌లో కనిపిస్తారాయన. 1953 నుండి మెహెర్‌బాబాతో ఆయనకు సన్నిహిత అనుబంధం వుంది. బాబా సందేశాలు, ఆదేశాలు నేరుగా ఆయన ఎన్నోమార్లు అందుకున్నారు. ప్రస్తుతం 80వ వసంతంలో గత దశాబ్దకాలంపైగా మెహెరాబాద్‌లో బాబా సమాధి చెంతనే ఓ చిన్ని పర్ణశాలలో బాబా నామస్మరణతో జీవనం గడుపుతున్నారు. మెహెరాబాద్‌లో ఆంధ్రా రెస్ట్ హౌస్‌కు ఎదురుగా దాదాపు 200 అడుగుల దూరంలో రామారావు గారు ఉండే చిన్న ఇల్లు కనబడుతూ ఉంటుంది. ఇటీవల 2010 జనవరి అమరతిథికి వెళ్ళినప్పుడు ఓ రోజున వారింటికి రమ్మంటే వెళ్ళాను. ఆయన ఉంటున్న ఇల్లు- ఓ చిన్ని గది. ముందరకు పంచలా- రేకులు దించారు. ఆ చిన్న గదిలో రాత్రిళ్ళు తలదాచుకునేంత మేరకే ఖాళీ ఉంది. మిగిలినదంతా మనకు గ్రంధాలయాల్లో మాదిరి అద్దాల బీరువాలతో బాబా పుస్తకాలతో నిండి వుంది. చేయి కదిపితే పుస్తకాలు తగులుతాయన్నట్లుంది. ఆ అల్మారాలోని పుస్తకాలలో ఎన్నో అరుదైనవి, అపురూపమైనవి వున్నాయి.మరెన్నో అరుదైన అవతారుని ఫోటోలున్నాయి.





ఏతావాతా- అదొక అవతారుని సాహిత్య భండాగారం. ఆసక్తిగలవారు తప్పక చూడవల్సిందే. ఆరు బయట రేకుల పంచలో నరసరావుపేట పడక కుర్చీ వుంది. దాని చుట్టూతా ఆయన చదువుతున్న బాబా పుస్తకాల దస్త్రంతో నిండివుంది. మీరు ఆయన వుండే ఇంటికి వెళ్తే, శ్రీ రామారావు చిరునవ్వుతో, ప్రేమగా ఆదరణగా- స్వాగతం పలుకుతారు. నిరాడంబరతకు నిర్వచనంగా ఉన్న రామారావుగారి గురించి శ్రీ బి.క్రిష్ణయ్య, హైదరాబాద్ రాసి పంపిన వ్యాసాన్ని, బాబా ప్రేమలో ఆయన తరించిన వైనాన్ని తెలియజేస్తుంది. దయచేసి పరిశీలించండి!! **-ఎడిటర్.**

## ఇది 1962 మార్చి నాటి సంగతి !!

అనంతమైన కోరికలతో నన్ను ఆశ్రయించకండని మెహెర్‌బాబా అనేక మార్లు తన ప్రేమికులను హెచ్చరించారు. అన్నీ తన ఇచ్ఛకు వదిలిపెట్టమన్నారు బాబా. స్వచ్ఛంగా తనని ప్రేమించమన్నారు. తన నుండి అమూల్యమైన ప్రేమను మాత్రం ఆశించమన్నారు. ఐతే, ఆచరణలో ఇదెంత మాత్రం, ఎంతమందికి సాధ్యమౌతుంది. అందునా భరించలేని కష్టాల ఊబిలో కూరుకుపోయినప్పుడు సామాన్యులకు అసలు సాధ్యమా? అని ప్రశ్నిస్తూ శ్రీ రామారావు, 1960వ సంవత్సరంలో తాను అనుభవించిన కష్టాల తోరణాలను ఇలా వివరించారు.

**ఇకపై ఆయన మాటల్లోనే ఆలకిద్దాం!! !!!**

"బిలాస్‌పూర్‌లో నేను రైల్వే ఉద్యోగిని. బిలాస్‌పూర్- అప్పట్లో మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో ఉండేది. 1960లో దురదృష్టవశాత్తూ, ఒక చేయని నేరానికి గాను నాకు కఠిన శిక్ష వేశారు. రెండేళ్ళపాటు జైలుకు పంపారు. దాంతో భరించలేని మానసిక బాధ అనుభవించాను.

నా మనస్సులోని బాధను వెళ్ళకక్కుతూ బాబాకు లేఖ రాశాను. నాకు భార్య, నల్గురు పిల్లలతో పాటు నా తల్లి కూడా నాతో పాటు ఉండేది. నేను జైల్లో వున్న రెండేళ్ళు బాబా నా కుటుంబ సభ్యులు ఆరుగురికి ఆర్థిక సహాయంగా ఇల్లు గడిచేందుకు నెలనెలా తగిన డబ్బు పంపారు. బాబా దయవల్ల, జైల్లో కూడా నా పట్ల ఎవరూ దురుసుగా ప్రవర్తించ లేదు. జైలు అధికారులు సినిమాల్లో చూపించేలా నాతో రాళ్ళు ఎత్తించే పనులు ఏనాడూ చేయించలేదు. జైలు ఆఫీసులో క్లరికల్ పని అప్పగించారు. దాదాపు ఫాను క్రింద కూర్చుని పనిచేశేలా గౌరవంగా చూశారు తప్పించి, ఖైదీగా ఏనాడూ నన్ను వారు చూడలేదు. ఇదంతా బాబా దయవల్లనేనని నా నమ్మకం.

1961 చివరిలో జైలు నుండి విడుదలయ్యాను. రైల్వే ఉద్యోగం కాస్తా

ఊడిపోయింది. జైలు నుంచి బయటకొచ్చాక బాబావారు పంపుతున్న నెలసరి డబ్బులు నిలిపివేశారు. ఊర్లో ఉద్యోగాన్వేషణలో నిమగ్నమయ్యాను. రైల్వేలో పనిచేసేటప్పుడు నాతో స్నేహంగా ఉన్నవాళ్ళందరూ నేడు దూరమయ్యారు. 'ఖైదీ'గా నాపై చెరగని ముద్ర పడింది. స్నేహితులనేవారు అయ్యో అనే సానుభూతి తప్పించి సహాయం కరవైంది. ఇంట్లో పూట గడవటం దుర్లభమయింది.

నేను తొలిసారిగా 1953లో మెహెర్‌బాబాను ఏలూరులో దర్శించుకున్నాను. అవతారునిలో సాక్షాత్తూ దేవదేవుడ్ని దర్శించుకున్నాను. ఆనాటి నుండీ నిత్యం మెహెర్‌బాబా నామంతో, ఆయన ప్రేమను పలువురికి పంచడంలోనే నిమగ్నమయ్యాను. బిలాస్‌పూర్‌లో బాబా నామవ్యాప్తికి - పలువురి దగ్గర మెహెర్‌బాబా గురించిన విషయాలు మాట్లాడుతూ కాలం గడుపుతున్నాను.

కానీ, ఇదిగో ఈ రెండేళ్ల జైలు జీవితం తర్వాత– ఉన్న గవర్నమెంటు ఉద్యోగం కాస్తా పోయి– ఎక్కడా ఉపాధి దొరక్క– నానా యాతనలు పడుతూ ఇనాళ్లూ ఉన్న ఈ ఊర్లో ఇంకా ఉండటం వేస్ట్ అనిపించింది. ఖైదీగా తనగురించి తెలియని మరేదైనా ఊరికి వెళ్ళిపోవాలని మానసికంగా నిర్ణయించుకున్నాను.

1962 మార్చి 15 లోగా ఎలాంటి ఉద్యోగం దొరక్కపోతే బిలాస్‌పూర్ వదిలేయాలని స్థిరంగా నిర్ణయించుకున్నాను. మార్చి ఒకటో తేదీన నా మనస్సులోని మాటల్ని అక్షర రూపంలో బాబాకు ఉత్తరం రాశాను. బిలాస్‌పూర్ వదిలేయడానికి బాబా అనుమతి కోరాను.

ఆ ఉత్తరం అందిన వెంటనే మెహెర్‌బాబా కార్యదర్శి, ఆదీ.కె.ఇరానీ, బాబా ఆదేశాల మేరకు ఓ టెలిగ్రాం పంపారు.


Baba Group - Meherabad 1955 - Ramarao at Baba's feet in Black Coat.

COME WHAT MAY , STAY AT BILASUR .

LETTER POSTED

ఏది ఏమైనా బిలాస్‌పూర్‌లోనే ఉండమని– వివరంగా ఉత్తరం పోస్టు చేసినట్లు మెహెర్‌బాబా కార్యదర్శి ఆదీ.కె.ఇరానీ టెలిగ్రాం పంపారు.

ఆ దరిమలా ఉత్తరం కూడా రాశా ఆ లెటర్‌లో ఏమని ఉందంటే....





"Baba definitely wants you not to be heartbroken, but to be bold and courageous. He wants you to make sincere efforts to get a job there only and try to forget your past, erase the feelings that you are an ex-convict. But, Baba has no objection to your leaving Bilaspur after 15th of March' 62, if you don't get a job".


భార్యతో శ్రీ రామారావు

ఆ లేఖలో బాబా శ్రీ రామారావ్‌ని ధైర్యంగా ఉండమన్నారు. నిరాశ పడొద్దన్నారు. బిలాస్‌పూర్‌లోనే ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేయమన్నారు. మాజీ ఖైదీననే విషయాన్ని మరచి పొమ్మనమని సూచించారు. 1962 మార్చి 15 తర్వాత కూడా ఎలాంటి ఉద్యోగం దొరకని పక్షంలో భిలాస్‌పూర్ వదిలిపెట్టడానికి మెహెర్‌బాబాకు ఎలాంటి ఆక్షేపణ లేదని తెలియజేయమన్నారని ఆదీ.కె.ఇరానీ రాసిన లేఖలో స్పష్టం చేశారు.

ఆ దరిమలా నా ఉద్యోగం ప్రయత్నాలు మరింత ముమ్మరం చేశాను. కానీ ఫలితం మాత్రం శూన్యం. మార్చి 7 ఆ తర్వాత మార్చి 8,9,10,11,12,13,14 తేదీలు సినిమా రీలులా తిరిగి పోయాయి. ఉద్యోగం కనుచూపుమేరలో కనపడలేదు. మార్చి 15 కూడా రానేవచ్చింది.

ఆ రోజు ఉదయం ఎప్పటిలాగానే నడుచుకుంటూ ఎంతో దూరం వెళ్ళి, తిరిగి వస్తుంటే ఓ మిలిటరీ కల్నల్ నన్ను చూసి పలకరించాడు. ఆయనతో నాకు చూచాయిగా పరిచయముంది. మెహెర్‌బాబా ప్రేమికునిగా మాత్రం నేనాయనికి పరిచయం. ఆయనతో పిచ్చాపాటీగా మాట్లాడుతూ తిరిగి ఎవరి ఇళ్ళవైపు వాళ్ళం వెళ్ళబోతుంటే కల్నల్‌జీ – నన్ను ఉద్దేశించి నీకు తెలుసుకదా– నేనూ, నా కొడుకూ, సివిల్ ఇంజనీరు, ఇద్దరం కల్సి ఓ కనస్ట్రక్షన్ కంపెనీ ఏర్పాటు చేశాం. ఈ కంపెనీలో పనిచేయడానికి ఓ నిజాయితీగల Public Relations Liason Official కావాలి. మంచి జీతం ఇస్తాం.

నీకు తెలిసిన వాళ్ళు ఎవరైనా ఉంటే– వెంటనే పంపమని నాతో అన్నారు.



Andhra Tour 1953 - Ramarao first from < left.

ఆ మాటలను నేను నమ్మలేకపోయాను. మెహెర్‌బాబానే వీరిని నాతో మాట్లాడించారనిపించింది.

కల్నల్‌తో వినమ్రంగా నా గురించి అంతా చెప్పుకొచ్చాను. నేను మాజీ ఖైదీనన్న విషయం, రైల్వేలో ఉద్యోగం పోయినప్పట్నుంచి అనుభవిస్తున్న మానసిక బాధ గురించి ఆయనతో చెప్పాను. ప్రస్తుత పరిస్థితుల్లో నాకు ఉద్యోగం తప్పనిసరని, ఆ ఉద్యోగమేదో తనకే ఇప్పించమని విన్నవించుకున్నాను. నా మాటలు ఏవీ ఆయన నమ్మలేనన్నాడు. జోక్ చేస్తున్నావా? అని ఛలోక్తిగా అన్నారు. ఎప్పుడూ నవ్వుతూ ఉండే నీవు, మెహెర్‌బాబా సందేశాల గురించి చక చకా చెప్పుకుపోయే నీలో ఇంతటి భదభాగ్ని రగులుతోందని నేను నమ్మలేకున్నానని అన్నాడాయన. అనతరం నన్ను ఆయనతో పాటు ఇంటికి తీసుకెళ్ళి బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటు చేశాడు. తన కొడుకును పరిచయం చేశాడు.

నా గురించి అన్ని విషయాలు కొడుకుతో చెప్పాడు. నా ఖైదీ జీవిత చిత్రాన్ని అతనితో కల్నల్ చెబుతూ, మాకు వాటి వేటితోనూ సంబంధం లేదంటూ వెంటనే ఉద్యోగంలో జాయిన్ అవ్వాలని నన్ను కోరాడు. ఆ రోజు మార్చి 15, 1962. అలా బాబా నన్ను ఆదుకున్నారు. ఆ దరిమలా కూడా కంటికి రెప్పలా కాపాడుతున్నారు.

మరోమాట, ఇంతటితో నా కథ ముగియ లేదు. మరో తప్పిదం నుండి కూడా బాబా నన్ను కాపాడారు. నేను జైల్లో ఉండే రోజుల్లో నా సహచర ఖైదీ- నాతో సన్నిహితంగా ఉంటూ- జైలునుండి విడుదలయ్యాక తన కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని వాగ్దానం చేశాడు. అవసరమైతే వచ్చి కలవమన్నాడు. ఐతే, ఇంతకాలం ఆతని ప్రవర్తన నచ్చక. ఆతడి గురించి ఆలోచించ లేదు. కానీ, ఏదీ దొరకని పక్షంలో ఆతడినే ఆశ్రయించాలనుకున్నాను. కల్నల్ సాబ్ పుణ్యమా అని, ఆ ఆలోచనలు మానుకున్నాను ఆ దరిమలా తెలిసిందేమంటే అతను చేసేది Illicit liquor వ్యాపారం. నేను గనుక అందులో చేరితేనో అనుకుంటేనే వెన్నులోంచి భయమేస్తుందని శ్రీ రామారావు ముగించారు. బాబా అనుక్షణం తనను నమ్ముకున్న వారిని రక్షిస్తారు. ఆపదలోనున్న వారిని ఆదుకునే పరమాత్ముడని శ్రీ బిలాస్‌పూర్ ఉరఫ్ వాడ్రేవ్ రామారావ్ పేర్కొన్నారు. ❀





## క్రొత్త పుస్తకం-సమీక్ష

# న మే భక్తః ప్రణశ్యతి

**'న మే భక్తః ప్రణశ్యతి'** - నా భక్తునికి ఎలాంటి నష్టము, కష్టము ఉండదు అని భగవద్గీతలో శ్రీ కృష్ణుడి ఉవాచను, ఈ అవతార కాలంలో మెహెర్‌బాబా తిరిగి పలుమార్లు ప్రకటించారు. తన ప్రేమికులకు భరోసా ఇచ్చారు.




అనితర సాధ్యమైన అవతారుని సందేశాలను నూటికి నూరు శాతం తమ నిత్య జీవన విధానంలో అమలుపరచి ధన్యులైన బాబా ప్రేమికుల జీవన రేఖా చిత్రాలు నేటి యువతకు, రాబోయే రోజుల్లో అవతారుడిని ఆరాధించే వారికి స్ఫూర్తిగా ఉండాలని ఈ పుస్తక రచయిత శ్రీ మల్లాది కృష్ణానంద్ ఓ 50 మంది బాబా ప్రేమికుల జీవన రేఖా చిత్రాలను గ్రంథస్తం చేశారు.

వీరందరూ మెహెర్‌బాబాను సాక్షాత్తూ ఈ యుగావతారునిగా,తమ ఇలవేల్పుగా ప్రేమించారు, ఆరాధించారు. వీరిలో కొందరు అనుక్షణం బాబా నామ స్మరణలోనే గడిపారు. మరికొందరు, నేటికీ 'బాబానామాన్నే' తమ ఉఛ్వాస నిశ్వాసాలుగా గడుపుతున్నారు. బాబా ప్రేమికుల గురించి రాసేటప్పుడు, ముఖ్యంగా బాబాలో ఐక్యమైన వారి గురించి రాసేటప్పుడు, ఆయా ప్రేమికులకు సంబంధించిన స్వీయ రచనలు, వారి సమీప బంధువులు, మిత్రులు, కుమారులు తదితరులతో మాట్లాడి తగిన సాధికార సమాచార సేకరణ చేసినట్లు ఆయన ఈ పుస్తకం ముందుమాటలో తెలిపారు. ఇకపోతే మిగిలిన వారందరి గురించి నేరుగా ఆయా బాబా ప్రేమికులతో మాట్లాడి ఎన్నో ఆసక్తికర విషయాలను సేకరించినట్లు తెలిపారు. భిన్న మతాలు, ప్రాంతాలకు చెందిన ఈ 50 మంది బాబా ప్రేమికుల జీవన రేఖా చిత్రాలను చదువుతున్నప్పుడు పలు సందర్భాల్లో కళ్ళు చెమ్మగిల్లుతాయి. మానవ రూపధారియైన భగవంతుడు, సాక్షాత్తూ అవతారమూర్తిగా అవతరించిన అవతార్ మెహెర్‌బాబా సమక్షంలో వీరు గడిపిన ప్రతి క్షణం అద్వితీయం, అనిర్వచనీయమూను. వీరు కలియుగావతారుడైన మెహెర్‌బాబాను తమ నిత్య సహచరునిగా

కాలం గడిపిన ధన్యులు,

**"TONGUE OF THE GOD"** గా కీర్తించబడ్డ బాబా మండలి సభ్యులు సో॥ ఏరుచ్ గురించిఈ గ్రంథంలో సవివర సమాచారం ఇచ్చారు. అలాగే, బాబా మండలి సభ్యులు సో॥కాలేమామ, గుస్తాద్‌జీ, అలోబాజీ, డా॥గోహెర్ ఇరానీ, తదితరుల గురించి ఈ పుస్తకంలో వీలయినంతమేర సవివర సమాచారం అందించడం ముదావహం.

మెహెర్‌బాబా ట్రస్టు చైర్మన్, శ్రీ భావూ కల్చురీ, ఆయన భార్య, రమా కల్చురీలు బాబా పరిధిలోకి వచ్చిన వైనం, అవతారుని వలలో భావూజీ చిక్కిన విషయాలు బాబా ప్రేమికులనే ఆశ్చర్యపరిచేరీతిలో రచయిత శ్రీ మల్లాది చక్కగా వర్ణించారు.

భక్త శిరోమణిని గాడేకర్ సాబ్‌కీ జై అని సాక్షాత్తూ అవతారుడు తన మండలివారిచేత జయ జయ ధ్వానాలు చెప్పించిన శ్రీ రామచంద్ర గాడేకర్ గురించి, అవతారునికి అంకితమైన డా॥ దౌలత్‌సింగ్‌జీ, పుకార్‌జీ, సుభద్రల గురించి ఈ పుస్తకంలో ప్రస్తావించడమైంది.

వివేకానందుని మాదిరి అనర్గళంగా అవతారుని సందేశాలపై ప్రసంగించి, అవతార్ మెహెర్‌బాబా ప్రేమను చూరగొన్న డా॥జి.యస్.యన్.మూర్తి, శ్రీ లక్ష్మీకాంత్ థాడేల గురించి, అలాగే, ప్రత్యేకించి బాబా ప్రేమికులే నమ్మలేనటువంటి అవతారుని చమత్కారం– శ్రీమతి తారాబాయ్ (మెహెరాబాద్), శ్రీ మంత్రవాది శ్రీ రామమూర్తి, డా॥ఆర్పీ రావ్, (హర్యానా), శ్రీమతి మెహెర్ మాయ ( విశాఖపట్నం), తదితరుల జీవన రేఖా చిత్రాలలో అగుపిస్తుంది.

గొప్ప నాస్తికుడు, కష్టమంటూ వస్తే దేవుడిని ఎలా వేడుకోవాలో కూడా తెలియని శ్రీ శత్రుఘ్న కుమార్ (డెహ్రాడూన్), తనకు పడిన కఠిన కారాగార శిక్ష నుంచి తప్పించమని భగవంతుడిని ఎలా సంభోదించాలో కూడా తెలియక, మిస్టర్ గాడ్! అని సంభోదిస్తూ, అన్యథా శరణం నాస్తి అని వేడుకుంటే, ఆర్తత్రాణ పరాయణుడిగా అవతార్ మెహెర్‌బాబా శత్రుఘ్న కుమార్‌ని ఆదుకున్న వైనం, అవతారునికి ఆకాశరామన్న ఉత్తరం రాసిన శ్రీ సమీర్ దిల్‌జాన్ (లక్నో)ల గురించి ఈ పుస్తకంలో ఎన్నో ఆసక్తికర విషయాలు తెలుస్తాయి.

1920వ దశకంలో మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా నిర్వహించిన హజ్రత్ బాబాజాన్ ఆశ్రమ పాఠశాల, ఆ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసిన శ్రీ ధాకే ఫాల్కర్ జీవన చిత్రంలో మెహెరుడు స్థాపించిన ఆశ్రమ పాఠశాల పనితీరు, నాటి సమాజంలో విశృంఖలంగా వున్న అస్పృశ్యత, అంటరానితనాల గురించి పాఠకులకు తగిన అవగాహన కలుగుతుంది. అంతేకాదు మహాత్మా గాంధీజీ కంటే పూర్వమే, సమాజంలో అంటరానితనం నిర్మూలనకై మెహెర్‌బాబా వేసిన పునాదులు గురించి విశదమవుతుంది. నాడు అవతార్ మెహెర్‌బాబా నిర్వహించిన ఆశ్రమ పాఠశాల– విద్యా విధానం, అస్పృశ్యతా నివారణ,





కుష్టువ్యాధి నివారణ వంటి కార్యక్రమాలు నేడు దేశ వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలుగా అమలవుతున్నాయన్న రచయిత వ్యాఖ్యను గమనించాలి.

తొలినాళ్ళలో శ్రీ ధాకే ఫాల్కర్ మెహెర్‌బాబాను భగవంతునిగా అంగీకరించడు. ఈ విషయాన్ని కూడా శ్రీ ధాకే బాబా ఎదుటనే కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాడు. తనకు నెలవారి ఇచ్చే జీతం కోసం టీచర్‌గా తాను హజ్రత్ బాబాజాన్ స్కూల్లో పనిచేస్తున్నానని నిర్ద్వందంగా ఆయన బాబా ఎదుట చెప్పాడు. ఐతే, అలాంటి టీచర్ మెహెర్‌బాబాకు అత్యంత సన్నిహిత ప్రేమికుడైనటువంటి అరుదైన విషయాలు అనేకం ఈ పుస్తకంలో చోటుచేసుకున్నాయి.

అలాగే, డా॥ తోట ధనపతిరావ్ నాయుడు, శ్రీ తాడిమేటి కుటుంబశాస్త్రి, శ్రీ బందెల బాపిరాజు, శ్రీ ఏడిద సత్తిరాజు, శ్రీ బాలగోపాల భాస్కరరాజు, శ్రీ మాజేటి రామ్మోహనరావ్, శ్రీ మాణిక్యాలరావు, శ్రీ నోరి ప్రకాశరావుల గురించి, కరుడు గట్టిన హేతువాది, దేవుడున్నాడంటేనే ఛీత్కరించుకునే శ్రీ ఎన్.వి.రమణయ్య, గుంటూరు, తదితరులు అవతారుడిని ఆరాధించిన, ప్రేమించిన తీరు, అవతారుని సేవలో విధేయతతో వారు సేద తీరిన వైనం, ప్రతివారూ తెలుసుకోవాలి. లోపలి పుటలలో పాఠకులను వేగంగా చదివించే రీతిలో రచయిత ప్రయత్నం చేశారు. సాదాసీదాగా కాకుండా పైన చెప్పినట్లు శ్రీ మల్లాది అనేక ఆసక్తికర అరుదైన వాస్తవ అంశాలను ఈ జీవన చిత్రాలకు జోడించారు.

మెహెర్ ప్రేమికులకు సంబంధించి తెలుగులో ఇలాంటి పుస్తకాల ప్రచురణ అరుదుగా జరిగింది. మెహెర్‌బాబాకు తమ సర్వస్వం అర్పించి కలియూగావతారునిగా ఆరాధించిన పెద్దల జీవన చిత్రాలు రాబోయే తరం యువతకు నూతన స్ఫూర్తి, అవగాహన,ఉత్తేజం, మార్గదర్శకంగా నిలుస్తాయి. మరెన్నో ఆదర్శవంతమైన విషయాలు తరవాత తరాలవారికి తెలుస్తాయి. అలాగే, ఇలాంటి పెద్దల జీవన చిత్రాలు గ్రంధస్తం చేయకుంటే, ఆ విషయాలు ఆ నోట ఈ నోట నాని వాస్తవాలకు సుదూరంగా రూపాంతరం చెందే అవకాశం దండిగా వుంది. అందుకే తానీ ప్రయత్నం చేపట్టానని రచయిత శ్రీ మల్లాది కృష్ణానంద్ ఈ వ్యాసకర్తతో అభిప్రాయపడ్డారు.

ఈ గ్రంథం రాబోయే తరంలోని వారికి, ముఖ్యంగా యువతకు ఒక స్ఫూర్తిగా ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి ఇంటా తప్పక ఉండాల్సిన చక్కని గ్రంథం – న మే భక్త ప్రణశ్యతి.

**ప్రాప్తి స్థానం–** మల్లాది శారద, మెహెర్‌బాబా మాస పత్రిక, గోదావరి గార్డెన్స్, ప్లాట్ నంబరు 32, యాప్రాల్, సికింద్రాబాద్ –500 087.

ఫోన్.. 99595 53218.

**– వివేకవర్ధన్**

## మా మాటలు

(మా ప్రతినిధి- సంచారి అందిస్తున్న అదనపు సమాచారం)

# ఖమ్మం సెంటర్, 47వ వార్షికోత్సవం

ఖమ్మం సెంటర్ 47వ వార్షికోత్సవం సందర్భంగా, ఏప్రిల్ 25న బాబా ప్రేమిక సహవాస్ ఘనంగా జరిగింది. సహవాస్ కార్యక్రమాన్ని శ్రీ పి.యస్.కె. శర్మ సమర్థవంతంగా నిర్వహించారు. శ్రీమతి ఎస్. సావిత్రమ్మ సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు. భజన కార్యక్రమాలు శ్రీమతి గిరిజారాణి, పద్మవతి, ఝాన్సీ లక్ష్మి, శ్రీ రమణ (పండుగమ్మ) విజయకుమార్, శ్రీ కమల్ దీప్తి, సూరి, మెహెర్ సందర్శన, శ్రీ సత్యనారాయణ, శ్రీ జి.ఎస్. ప్రకాశరావు చక్కగా గానం చేశారు.

కార్యదర్శి, శ్రీ ఎన్.రామన్న నివేదిక సమర్పించారు. శ్రీ ఎల్.వెంకయ్య స్వాగతం పలికారు. శ్రీమతి డి.ఉమాదేవి (విజయవాడ), శ్రీ బి.రామక్రిష్ణయ్య,, శ్రీ ఎన్.వి.సత్యనారాయణ- తదితరులు ప్రసంగించారు.

# మెహెరస్థాన్‌లో యువ సమ్మేళనం

మెహెరస్థాన్, కొవ్వూరులో యువ సమ్మేళనం మే 9న వేడుకగా జరిగాయి. ఈ సహవాస్‌ను ఆసాంతం యువతీయువకులు చక్కగా నిర్వహించారు. బాబావారి సప్తవర్ణ పతాకావిష్కరణ కార్యక్రమ నిర్వహణ, భజనలు, ఆర్కెస్ట్రా, ఇలా ప్రతి ఒక్కటీ యువ బాబా ప్రేమికులే బాధ్యత చేపట్టారు. కార్యక్రమ నిర్వాహకునిగా కోడూరి ప్రసాదరావు గారి మనుమడు కోడూరి సాయి చైతన్య నిర్వహించాల్సి వుండగా, అతను ఊర్లో ఉండని కారణంగా శ్రీ కోడూరి ప్రసాద్‌గారు కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ బాబా ప్రేమికులు నాగేంద్ర- లక్ష్మి, మెహెర్ ప్రియతమ్, ప్రశాంత్, మెహెర్ సుప్రియ, శ్వేత, సురేంద్ర, మెహెర్ చంద్ర, మెహెర్ తేజ, బి.హరికృష్ణ- తదితరులు మెహెర్‌బాబా సందేశాలు- ముఖ్యంగా విధేయత, మానవ జన్మ, ప్రేమ-బాబావారి ఏలూరు పర్యటనా విశేషాలు ఇలా పలు అంశాలపై చక్కగా ప్రసంగించారు. శ్రీ బాలగోపాల భాస్కరరాజు గారి ఆత్మకథగా సంకలం చేసిన **"మెహెర్ దేవునితో"** గ్రంధాన్ని శ్రీ కోడూరి ప్రసాద్ అవిష్కరించారు. యువ బాబా ప్రేమికులు భజన గీతాలు, కుమారి బిందు నృత్యం హృద్యంగా వుంది. కార్యక్రమ నిర్వహణ పట్ల అబ్బురపడిన పెద్దలు, బాబా ప్రేమికులు, యువతను మనసారా దీవించారు. ఈ కార్యక్రమ విజయవంతంలో సహకరించిన బాబా ప్రేమికులు శ్రీమతి సుబ్బలక్ష్మి (విజయవాడ), శ్రీ బాపిరాజు (ఏలూరు) అభినందనీయులు. ❀







# బాబాలో లీనమయ్యారు

శ్రీమతి మంజులా మాణిక్ ప్రభు (71) 2010 ఏప్రిల్ 8న బాబాలో ఐక్యమాయ్యారు. వీరి భర్త మాణిక్ ప్రభు 1952లో అవతారుడిని దర్శించుకున్నారు. మెహెర్‌బాబా ఆదేశాల మేరకు డా॥ దౌలత్ సింగ్‌తో కల్సి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సహవాస్ కార్యక్రమానికి శ్రీ మాణిక్ ప్రభు హాజరయ్యారని వారి కుమారుడు శ్రీ మెహెర్ గీత్ తెలిపారు. ఆ సమయంలో దౌలత్ సింగ్, బాబాలతో కలిసి తన తండ్రి తీయించుకున్న ఫోటో తమ వద్ద వుందని వారి కుమారుడు శ్రీ మెహెర్ గీత్ అన్నారు. వరంగల్లులో స్కూల్సు ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన శ్రీ మాణిక్ ప్రభు ఉద్యోగరీత్యా నిర్మల్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు బదిలీపై వెళ్ళినప్పుడు ఆయా ప్రాంతాల్లో బాబా సెంటర్ల ఏర్పాటులో విశేష కృషి చేసారని మెహెర్ గీత్ (9949993200)పేర్కొన్నారు. నిరంతరం బాబా నామజపంలో ఉండే తమ తండ్రి 1995 ఏప్రిల్ 29నబాబాలో లీనమయ్యాని తెలిపారు.



# శ్రీ గుగ్గిలం

శ్రీ గుగ్గిలం సుబ్బారావు (81) 2010 ఏప్రిల్ 16న బాబా నామ జపంతో అవతారునిలో ఐక్యమయారు. శ్రీ సుబ్బారావు ఆంధ్ర బ్యాంకులో ఆఫీసరుగా పనిచేసి పదవీ విరమణ తర్వాత విశాఖపట్నంలో స్థిరపడ్డారు. మెహెర్‌బాబా సందేశాలను తు.చ.తప్పక ఆచరణలో అమలుపరచిన శ్రీ సుబ్బారావు నేటితరం యువతకు ఆదర్శం అని స్థానిక బాబా ప్రేమికులు తమ సంతాపం వ్యక్తం చేశారు. శ్రీ సుబ్బారావు గారింట్లో ప్రతి శుక్రవారం సాయంత్రం బాబా సమావేశం నిర్వహించేవారని, శుక్రవారంనాడే ఆయన బాబాలో ఐక్యమవడం ఓ విశేషం అని ఆయన మనుమరాలు శ్రీమతి అలేఖ్య మెహెర్ పేర్కొన్నారు.

## నూతన కార్యవర్గం, శ్రీకాకుళం సెంటర్

గౌరవ అధ్యక్షులుగా వి. సీతా కళ్యాణి,అధ్యక్షులు, ఎస్.వి.సత్యన్నారాయణ, ఉపాధ్యక్షులు, సత్యన్నారాయణ, ఎమ్. సుబ్బారావు, కార్యదర్శి-పి.వి.రంగ ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి, బి.ఎస్.ఎస్.వరప్రసాదరావు,, పి. భాస్కరరావు, కోశాధికారి- ఎమ్. త్రినాధరావు ఎన్నికయినట్లు కార్యదర్శి తెలిపారు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

***(గత సంచిక తరువాయి)***

హుస్సేన్ వేదన అర్థమయితే కదా! రావ్ సాహెబ్ మాదిరిగా స్పందించగలగడానికి. దైవీ ప్రేమామృతం రుచిచూసిన హృదయరోదన హుస్సేన్‌ది. దైవీ ప్రేమామృతం తెలిసిన వారికే అర్థమవుతుంది. దైవీ ప్రేమలో ఎడబాటు, వ్యథ, బాధ కూడా తీయనివేనట. ఆ రూపేణా అదో అనిర్వచనీయానందం కల్గుతుందట.

ఇది ఎవరికి తెలిసినా, తెలియకపోయినా ప్రేమమూర్తికి తెలుసు. అందుకనే నవ యుగావతారుడు ఈ పిల్లల్లో ఎడబాటు తెచ్చిన వ్యథకి కదిలి పోయాడు. తానూ వారితో వొకర్తై కనులు చెమర్చారు. తమ గది నుంచే ఆ రుధిర హృదయాలకి వూరట కల్గించారు. ఆ రాత్రి బాబావారు నిద్రపోలేదు. జనన మరణాలకే, నిద్ర మెళుకువ అవస్థలకీ అతీతుడైన ప్రియతమ సనాతనుడు నిద్రకు దూరంగా, ఏకాంతంగా గడిపారు ఆ రాత్రి.

కబీరు ఏమన్నాడో తెలుసా? తిరగలి రాళ్ళ మధ్య చిక్కిన వారెవ్వరయినా నలిగి నలిగి పిండి అయిపోవాల్సిందే. వాళ్ళను ఎవరూ కాపాడలేరు. ప్రియతమునితో ఎడబాటు వల్ల కలిగిన బాధ అటువంటిది అని కబీరు అంటాడు.

ఇదే భావనని తెనుగు కవి మరో రకంగా వర్ణించాడు. గుండె గొంతులోన కొట్టాడుతాది అని ప్రియురాలి విరహ తాపాన్ని వర్ణిస్తున్నట్లు వర్ణిస్తూనే, తాత్విక చింతన చేశాడు

బాబా కంట తడి కనిపించింది ఆ వేళ. బాబా కంట తడికి అర్థం చెప్పగలవారెవరు? ప్రేమాస్పదుని మనస్సులోకి తొంగి చూడగలిగినదెవరు? ఏది ఏమైనా ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పవచ్చు. ఈ చిన్నారుల ప్రేమ, మూగ వేదన బాబాని కదిలించింది. ఆయన మనస్సు స్పందించింది. ద్రవించింది. ఆ వేళ ఎవర్నీ దగ్గరికి రావద్దని శాసించారు. మాటామంతీ అసలు లేనేలేదు. మరి మిగిలిన పిల్లల సంగతికి వస్తే వాళ్ళకి భయం పట్టుకుంది. మాకూ అలోబా, హుస్సేన్‌ల గతి పడుతుందా? మమల్నీ బలవంతంగా తీసుకుపోతారా ఇళ్ళకి అని భయపడసాగారు. పాపం! ఏమీ తెలియని వయస్సు వాళ్ళది?





బాబాయే సర్వమని నమ్మిన మనస్సు వాళ్లది? ఏమీ పాలుపోని సమయమది. మర్నాడు మండలివారు ఇంకా తమ కాలకృత్యాలు తీర్చుకొంటుండగానే పూనా నుంచి చాలా మంది దిగారు. ఘనీ, మున్షీజీ, బాబూ సైకిల్ వాలా, రమ్జూ, సదాశివ్, రుపామయి, హోర్మోజు, అర్దషీర్ ఇరానీ, దస్తూర్ నామ్దార్ ఇరానీలకి బస్సు దిగుతూనే ఎదురైన దృశ్యం హతాశులని చేసింది.

బాబావారు చిరాకుగా వున్నారు. రాత్రి నిద్ర లేదేమో, అలసట బాబా మొహంలో స్పష్టంగా కన్పించింది.

అయ్యో, ఇంత దూరం నుంచి వస్తే, ఇలా అయిందేమిటి అని బాధపడ్డారు.

వీరందరూ ఎందుకు వచ్చారో తెలుసా?

ఆవేళ్టి తేదీ ఫిబ్రవరి 18. ఈ వేళ బాబా వారి పుట్టినరోజు.

33 ఏళ్ళు నిండి 34 వ ఏట అడుగుపెడుతున్నారు. జయ జయధ్వానాల మధ్య, జన్మదిన శుభాకాంక్షలు చెప్పాలని వీరందరూ గంపెడు సంతోషంతో వచ్చారు.

ప్రేమికుల ఆంతర్యం బాబాకి తెలియదు కనుకనా?

అందుకని, ఈ వేళ నాకు పుట్టినరోజు సంబరాలు వద్దని అని కూడా, సరే కానివ్వండి మీ ఇష్టం", అన్నారు. ఏకాంతవాసంలో వుంటున్నా భక్తులకి దర్శనమిస్తాను ఈ వేళ అన్నారు.

ఒక్కసారిగా మెహెరాబాద్‌లో వాతావరణం మారింది. ఎక్కడ చూసినా కొత్త ఉత్సాహం, కొత్త ఆనందం కనిపించాయి.

ఉదయం తొమ్మిందింటికి బాబావారి పాదాలు కడిగి, ఆ నీళ్ళని నెత్తిన జల్లుకొని తరించారు. ముందుగా బాబా వారి పాదాలు కడిగే భాగ్యం ఆశ్రమం పిల్లలకి దక్కింది. వారి తర్వాత, స్త్రీ మండలి బాబా పాదాలకి అభిషేకం చేసింది. పురుష మండలి వంతు స్త్రీ మండలి తర్వాత వచ్చింది.

11 గంటలకి అభ్యంగన స్నానం చేయించారు. ఆ అదృష్టం గుస్తాద్‌జీ, రుస్తుం, నావల్ తలాతీ, మెహన్ షాహనేలది. అత్తరు కలిపిన గోరువెచ్చని నీళ్ళతో స్నానం చేయించారు.

మెహెరాబాద్‌కి వచ్చిన వారందరికీ బాబా దర్శనమిచ్చారు. అందరూ ముక్త కంఠంతో ఆరతి పాడారు.

సాయంత్రం కవ్వాలీ కార్యక్రమం ఏర్పాటయింది. బాగా ప్రొద్దుపోయే వరకూ కవ్వాలి పాటలు వినిపించారు.. అయితే నాటి సంగీత ఝరి బాబావారి మనస్సుని తేలిక పరిచిన దాఖలా లేదు.

ఫిబ్రవరి 19వ తేదీ సాదా సీదాగా గడిచింది. ఆ మర్నాడు గాలి వాన కురుస్తుందని ఎవరూ వూహించలేదు.

ఇరవై తేదీ ఉదయాన్నే ఆఘా ఆలీ తండ్రి, హజీ మహమ్మద్ ప్రత్యక్షమయ్యాడు.

నా కొడుకుని తీసుకుపోతానన్నాడు.

ఈ సంగతి చెప్పగానే బాబావారు తీవ్రంగా స్పందించారు.

“ఆలీ వెళ్ళిపోతే, అంతా పోతుంది. నేను ఏకాంతవాసం నుంచి వచ్చేస్తాను. స్కూలు మూసేస్తాను” అన్నారు.

బాబావారు ఎప్పుడూ ఇలా మాట్లాడ లేదు. ఈ సంగతిని మండలివారు ఆలీ తండ్రికి చెప్పారు. మీ పిల్లాడికి ఏమీ భయం లేదు. ఇక్కడే వుండనీయండి చదువుకోనీయండి. వాడి మతాన్ని ఎవరూ మార్చరు. మత భ్రష్టుడయ్యే ప్రసక్తే లేదు, అని భరోసా పలికారు.

వీళ్ళ వేడుకోలుతో కొంచెం మనస్సు కరిగిందేమో, “సరే మా వాడిని ఇక్కడే వుంచుతాలెండి’ అన్నాడు ఆలీ తండ్రి. బొంబాయి వెనక్కి వెళ్ళి పోయాడు. ‘హమ్మయ్య’ అని వూపిరి పీల్చుకొన్నారు. మండలివారు.

రెండు రోజులు గడిచాయి. కొత్త ఉపద్రవం వచ్చింది. ఈసారి ముగ్గురు వచ్చారు. వీళ్ళందరూ మహ్మదీయులే. బొంబాయి వాసులు. వాళ్ళలో ఒకాయన టీచరు. మహమ్మదీయ మత సిద్ధాంతాలనీ, ఆచార వ్యవహారాలనీ బోధిస్తాడాయన. ఈ ముగ్గురిదీ ఒక్కటే పాట. ఇక్కడ మెహెరాబాద్ ఆశ్రమం స్కూల్లో మా పిల్లలు మత భ్రష్టులవుతున్నారు. పాదాభివందనం మా మతం ప్రకారం తప్పు. కానీ ఇక్కడ బాబా పాదాలకి మా పిల్లలు మొక్కమంటున్నారట. అబ్బే! ఇది పద్ధతి కాదు. అని, ఛీంకరించారు.

మండలివారు ఎంత చెప్పినా మీ మాట వినేదే లేదు అని తేల్చి చెప్పేశారు.





ఆ ముగ్గురిలో ఒకరు టీచరు అని చెప్పాము కదా. నీకు బొంబాయిలో ఎంత జీతం వస్తోందో, అంత జీతం ఇస్తాము. మా స్కూల్లో పని చేయి అని బాబా అన్నారు. కాస్తంత మెత్తబడ్డట్లు కన్పించారు. బహుశా బాబా మాటకాదనడేమో అనిపించింది కూడా. కానీ ఇంతలో ఏమయిందో ఏమో మరి, ‘బాబా, నీ వుద్యోగం నాకు వద్దు. నా పిల్లాడిని తీసుకుపోతానన్నాడు. బాబా వారు సరే నీ ఇష్టం అన్నారు. అలా 22వ తేదీన ముగ్గురు ముస్లిమ్ పిల్లలు ఆశ్రమం నుంచి నిష్క్రమించారు.

ఇంతలో ఆలీకి మళ్ళీ పిలుపువచ్చింది. వాళ్ళ నాన్నతో వ్యాపారం చేస్తున్న వ్యక్తి వచ్చాడు-ఆలీని వాళ్ల నాన్న తీసుకురమ్మన్నాడని అన్నాడు. ఏ కళనున్నాడో, మండలి వారి మాట విన్నాడు. ఆశ్రమ స్కూల్లో ఆలీ వుండాలి. ఇది బాబా వారి ఇచ్ఛ అని చెప్తే, ఎదురు చెప్పలేదు. మీకు గుర్తుందో లేదో, ఆలీని స్కూల్లో చేర్చుకోవటం బాబాకి ఇష్టంలేదు. తండ్రితో ఆలీ మెహెరాబాద్ వచ్చినప్పుడు బాబా నిర్మొహమాటంగా ఆ మాటే చెప్పారు. అలా ఎందుకు చెప్పారా అని ఆనాడు ఆశ్చర్యపడ్డ మండలి వారికి, ఈనాటి ఆలీ తండ్రి ధోరణి కనువిప్పు కల్గించిందనాలి.

ఫిబ్రవరి 25వ తేదీన హాజీ మహమ్మద్ మళ్ళీ వచ్చాడు. “ఇదిగో, ఆలీని నాతో పంపుతున్నారా? లేదా, అని పట్టుపట్టాడు. రావ్ సాహెబ్ అతగాడిని మాటల్లోకి దింపాడు. గంటల తరబడి వాళ్ళిద్దరూ ఏమి మాట్లాడారో తెలియదుకానీ, ఆలీ ఆశ్రమంలో వుండటానికి మహమ్మద్ వొప్పుకొన్నాడు. – హమ్మయ్య అని రావ్ సాహెబ్ వూపిరిపీల్చుకొంటూంటే ఇంకొకరు వచ్చారు. నా కొడుకుని తీసుకుపోదామని వచ్చానన్నారు. ఆలీ తండ్రి అతనితో కాసేపు మాట్లాడాడు. మనస్సు మారింది. ‘ఇదిగో రావ్ సాహెబ్! మావాడిని నాతో పంపేయి,’ అన్నాడు. రావ్‌సాహెబ్‌కి సహనం నశించింది. ఇప్పుడే కదా నాకు మాటిచ్చావు. పిల్లాడిని బాబా దగ్గరే ఉంచుతానన్నావు. ఇంతలోనే మాట తప్పుతావా అని నిలదీశాడు.

హాజీ మహమ్మద్ వెనక్కి తగ్గలేదు. నేను మాట తప్పుతాను. ఐతే ఏమిటంట’, అని ఎదురు ప్రశ్న వేశాడు. ఏరా మీ నాన్న నిన్ను తీసుకుపోతానంటున్నాడు. వెళ్లిపోతావా అని ఆలీని అడగ్గానే, పాపం, వాడు బావురుమన్నాడు. నేను వెళ్ళనని భీష్మించాడు. గొంతుకోసుకోటానికి తయారయ్యాడు. నాకిదే పరిష్కృతి. ఈ కత్తి వేటుతో మా నాన్న బెడద తీరుతుందన్నాడు. తప్పు.. అలా చేయకూడదని మండలివారు ఆలీకి నచ్చ చెప్పారు.

బాబా చెవినీ సంగతి వేశారు. బాబావారు ఆలీని చివాట్లు పెట్టారు. ‘ఎప్పుడూ ఇలాంటి పని చేయకని హెచ్చరించారు. నిన్ను తీసుకువెళ్ళిపోతే నేను ఏకాంతవాసం నుంచి బయటకైనా వస్తాను. స్కూలునయినా మూసేస్తాను. ఈ రెండింటిలో ఏదో ఒకటి తథ్యం అన్నారు.

ఇదంతా ఆలీ తండ్రి వింటున్నాడు. అయినా అతనిలో చలనం రాలేదు. పట్టు విడవలేదు. పిల్లవాడితో జట్కా బండి ఎక్కి నగర్‌కి వెళ్ళాడు. అక్కడనుంచి బస్సో, రైల్లో పట్టుకొని బొంబాయి వెడతారుట. ఆహా ఆలీ మూగవేదన బాబావారికి తెలుసు. వారి మాయా నాటకంలో ఇదంతా వో ఘట్టం.

ఆలీ వెళ్ళిపోయిన కాసేపటికి బాబా మండలివారిని పిలిచారు. వారు అందరూ సమక్షంలోకి రాగానే వో ప్రశ్న వేశారు.

ఎన్ని రోజులుగా ఉపవాసదీక్షలో వున్నాను.

107 రోజుల నుంచి బాబా అన్నారు. మీరు నవంబరు 10న ఉపవాసదీక్ష పట్టారు.

ఏకాంతవాసం మొదలయి ఎన్ని రోజులయింది.

67 రోజులయింది బాబా అన్నారు. మీరు డిసెంబరు 20వ తేదీ నుంచి ఏకాంతవాసంలో వుంటున్నారు.

ఈ మాటలు విన్న బాబా చిరునవ్వు నవ్వారు. "నాకు బాగా నీరసంగా వుంది. ఏకాంతవాసం, ఉపవాసం మానేస్తాను. నేను అనుకొన్నది ఒకటి జరిగింది. ఇంకొకటి. నా లక్ష్యం నెరవేరలేదు. మళ్ళీ ఇంకోసారి ఏకాంతం, ఉపవాస దీక్షలు పట్టాలి. సరే కానివ్వండి, అన్నారు.

నన్ను ఎవ్వరూ తాకకండి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నన్ను ముట్టుకోకండి అని హెచ్చరించారు. ఇలా ఎన్ని రోజులు అంటే, పది రోజులపాటు అన్నారు. ఒకవేళ నేనుగా మీరు నన్ను తాక వచ్చును, అని అంటేనే మీరు నన్ను తాకవచ్చు అన్నారు.

బాబావారు ఎప్పుడు ఏకాంతవాసం ముగిస్తారన్న ధర్మసందేహం మర్నాడు అంటే ఫిబ్రవరి 26వ తేదీన తీరింది. నేను ఈవాళ నుంచి ఏకాంతవాసం నుంచి బయటకి వస్తానని బాబావారే స్వయంగా చెప్పారు. ఆహా ఆలీ నిష్క్రమణం గురించి కాస్సేపు మాట్లాడారు. బొంబాయి వెళ్ళి కలిస్తే ఆలీ తండ్రి మనస్సు కరుగుతుందేమో అని మండలి వారొకరు అన్నారు. దానిదేముంది ఎవరో వొకళ్ళు వెళ్ళి ఆలీ తండ్రిని కలిసి రండి", అన్నారు బాబా. బైదుల్‌ని, రావ్ సాహెబ్‌కి ఈ పని అప్పగించారు. వారం రోజుల్లో ఆలీతో సహా రావాలి మీరు అన్నారు.

ఒకవేళ ఆలీ కనుక వెళ్ళిపోతే, మెహెరాబాద్‌లో అన్ని పనులకీ స్వస్తి చెప్తానని బాబా అన్న సంగతి పాఠకులకి గుర్తుంది కదూ!

పాఠకులకి గుర్తున్నా లేకున్నా బాబావారికి మాత్రం తమ మాట గుర్తుంది.





మెహెరాబాద్ కొండపైన పిల్లల కోసమని టెంపరరీగా కట్టినవి తీసేయమని ఆర్డరు ఇచ్చారు. సరే బాబా అంటూ కొంతమంది ఆ పనికి పూనుకొన్నారు. ఇంకొంత మందిని పిలిచి, ఇంకో పని అప్పగించారు. అది ఏమిటో తెలుసా? వూహించగలరా? కొన్ని పాత వాటికి మరమ్మత్తులు చేయాలట. మరికొన్ని కొత్త గదులు కట్టాలట.

ఇదేమి చోద్యం. వో ప్రక్కన పడగొడ్తుంటే, మరో ప్రక్కన కట్టడం ఏమిటి? బాబా పనులన్నీ గమ్మత్తుగా కన్పిస్తాయి. అర్థం కావు.

ఆ రోజు (26వ తేదీ) సాయంత్రం 5 గంటల 45 నిమషాలకి బాబావారు ఏకాంతవాసంకు తెరపడింది. గొయ్యి గది నుంచి బయటకి వచ్చారు. మెహెరాబాద్ కొండపై ఆనందం వెల్లివిరిసింది. లాగుడు రిక్షాను అందంగా అలంకరించారు. బాబాని రిక్షాలో కూర్చోమన్నారు. బాబావారు సరేనని రిక్షా ఎక్కారు. వెంటనే ప్రేమాశ్రమం పిల్లలు రిక్షాని దిగువ మెహెరాబాద్ దారి పట్టించారు. ధుని దగ్గరవుతుంటే, రిక్షాని కాసేపు ఆపారు. ఇంతలో ఆకాశంలో పెద్ద మెరుపు మెరిసింది. ఏమి మెరుపు అది! ఆ వెలుతురుకి కళ్ళు మూతలు పడినై. బాబావారు ధుని దగ్గరకి రాగానే ధుని నుంచి వో జ్వాల పైకి లేచింది. మెరుపు వల్ల పుట్టిందా మంట? ఆ మెరుపు, ఈ మంట బాబావారికి స్వాగతం పలుకుతున్నాయా? ఏమో ఎవరికి తెలుసు. మెరుపు ఎంత వేగంగా ప్రత్యక్షమయి మాయమయిందో, అలానే ధుని జ్వాల కూడా ఒక్కసారి దర్శనమిచ్చి మాయమయింది. ధుని దగ్గర కాస్సేపు బాబా కూర్చొన్నాక, మెహెరాబాద్ అంతటా బాబాని రిక్షాలో త్రిప్పారు పిల్లలు.

ఈవాళ్టకి బాబా మహిళా మండలి గదుల వైపుకి వచ్చి రెండు నెలలు అయింది. అందుకనే బాబా రాకతో వాళ్ళ ఆనందానికి పట్టపగ్గాలు లేవు.

బాబావారికి మెహెరా రోజూ ఫ్లాస్కులో కాఫీ పంపేది. ఫ్లాస్కు తీసుకొని కొండపైకి వెళ్ళడం బాబా గారి దగ్గర వుంచడం లాహూ పని. వీడొక చిన్నవాడు. అల్లరివాడు కాదు. కానీ, బాబా వారికి ఫ్లాస్కులో ఏమి పంపుతున్నారు అన్న ఆలోచన వచ్చింది. అంతే కొండ ఎక్కుతూ, పొదల మాటున దాగి, కాస్తంత కాఫీ త్రాగి వోహెా! ఇది కాఫీనా అనుకొన్నాడు. అలా రోజూ, మెహెరా ఫ్లాస్కులో కాఫీ సగం లాహు పరమయింది. బాబాకీ సంగతి తెలీదు. ఫ్లాస్కులో నిండా లేదు. అనుకొన్నారే తప్ప లాహు మహత్యం తెలియలేదు.

ఏకాంతవాసంతోపాటు ఉపవాసం వుంటున్న బాబావారు ఆ సగం కాఫీ కూడా త్రాగేవారు కాదు. కాస్తంత నాలుక తడుపు కొన్నట్లు వో చుక్క కాఫీ తీసుకొనేవారు. ఇన్ని రోజుల తర్వాత మెహెరా కనబడగానే, నిలదీశారు!

"నేను ఫ్లాస్కు నిండా కాఫీ రోజూ పంపమని నీకు చెప్పాను? గుర్తుందా. లేదా? మరి నాకు సగం ఫ్లాస్కు ఎందుకు పంపావు", అని అడిగారు.

మెహెరా నిశ్చేష్టురాలయింది.

లాహు నిర్వాకం ఆమెకి తెలియదు కదా!

'అయ్యో! బాబా! అలా ఎలా జరిగింది' రోజూ ఫ్లాస్కులో నిండా కాఫీ పోసేదాన్ని. నేనే మీకు పంపించే దాన్ని అని, రుద్ధ కంఠంతో అన్నది,

నాజా, ఖోర్షేద్‌లు మెహెరా చెప్తున్నది నిజం బాబా అన్నారు. ఫ్లాస్కులో కాఫీ పోస్తుంటే మేము చూసేవాళ్ళం అన్నారు.

లాహూని పిలిపించండి అన్నారు. కబురు పెట్టగానే వాడు వచ్చాడు. "ఏరా! నువ్వు బాబా కాఫీ త్రాగేవాడివా రోజూ", అని గదమాయించారు.

లాహూ తటపటాయించ లేదు. మాట నాన్చ లేదు. బాబా కాఫీ ఎలా వుంటుందోనని త్రాగేవాడినని చెప్పాడు. వాడి నిజాయితీ, ఆ అమాయక మొహం చూడగానే ఎవరికీ కోపం రాలేదు. బాబావారి సంగతి .... చెప్పాలా? నిజం వొప్పుకొన్నావు కాబట్టి క్షమించాను – ఫో, అన్నారు. ఐతే, నేను రోజూ లాహు ప్రసాదం తీసుకొన్నాన్నమాట అని బాబా అనడంతో, అందరూ ఘొల్లున నవ్వారు. లాహూ పాపం సిగ్గుపడ్డాడు. మళ్ళీ ఇలా ఎప్పుడూ చేయకూడదని మనస్సులోనే అనుకొన్నాడు. ఎందుకంటే బాబావారు ఉపవాస దీక్ష మానలేదు. రోజు మొత్తానికి కాఫీ రెండు సార్లు త్రాగేవారు.

సరే, రిక్షా విహారం సంగతికి వస్తే, బాబాని మరి కాస్సేపు మెహెరాబాద్‌లో త్రిప్పి, అందరూ కొండ పైకి చేరారు. దారిలో, ధుని దగ్గర వో 15 నిముషాలసేపు ఆగారు.

అప్పుడు బాబావారు ఏమన్నారో తెలుసా? 'ధుని ఇప్పుడే చెప్పింది నాతో. మనమంతా ఎప్పటిలా మన పనులు చేసుకోవాలి అన్నారు. ఈ మాటలకి అర్థం ఏమిటీ?

ఆలీ వెళ్ళి పోతే స్కూలు మూసేస్తానని బాబావారు లోగడ అన్నారు కదా! బహుశా ఇప్పుడు స్కూలు మూత పడదన్న సంకేతం ఇస్తున్నారనుకోవాలి. ఇంకేమీ మార్పులు వుండవా? ఈ ప్రశ్నకి సమాధానం కాస్సేపటిలో దొరికింది. సాధక ఆశ్రమంలో వో నలుగురు ఏకాంతవాసం వుంటున్న సంగతి పాఠకులకి తెలుసు కదా. వారితో "మీరు ఇహ ఏకాంత వాసం మానేయండి! అని బాబా ఆదేశించారు. ఐతే బాబా తమ ఉపవాస దీక్ష మానలేదు. రోజునికి కేవలం రెండే రెండుసార్లు కాఫీ తీసుకుంటున్నారు. మెహెరాబాద్ కొండ హడావుడి హడావుడిగా వుంది. ఎప్పుడో అవసరమనిపించి కల్పించిన తాత్కాలిక వసతులని వో ప్రక్కన కూల్చేస్తున్నారు. మరో ప్రక్కన క్రొత్త వసతులు కల్పిస్తున్నారు.





రిక్షా విహారయాత్ర తర్వాత ఐదు రోజులపాటు ఈ పనిలో అందులో బిజీ బిజీ.

ఆలీ తిరిగి రావచ్చని 26వ తేదీన టెలిగ్రాం వచ్చింది. బైదుల్, రావ్ సాహెబ్ పంపారు ఈ తంతిని. ఆందరిలో సంతోషం వెల్లివిరిసింది.

కానీ ఎందుకనో బాబావారిలో అసంతుష్టి కనిపించింది. 27 వ తేదీన బాబా గొయ్యి గది దాటి బయటికి రాలేదు. ఎంతో అసహనంగా కనిపించారు. కాసేపు నిదానంగా కూర్చుంటే ఒట్టు. గొయ్యి గదిలోకి దిగినట్లే దిగి పైకి వచ్చేవారు. మళ్ళీ కాసేపటికి గొయ్యిలోకి వెళ్ళేవారు.

ఇలా పైకి క్రిందకీ, క్రిందకీ పైకి ఎన్నిసార్లు పచార్లు చేశారో చెప్పలేము.

కాస్సేపు క్రింది కూర్చునేవారు.

కూర్చున్నారు కదా ... హమ్మయ్య .. అనుకుంటుంటే, నడుం వాల్చేవారు. పోనీలే, కాసేపు నడుము వాల్చారు కదా అనుకున్నంతలో లేచి కూర్చునేవారు.

మళ్ళీ పచార్లు ప్రారంభం. ఆ వేళ రోజంతా, బాబావారిలో ఏదో చెప్పలేని అసంతృప్తి, చిరాకు కనిపించాయి.

**– సశేషం**

## విజయనగరం సెంటర్ నూతన కార్యవర్గం

ఇటీవల మే 4న జరిగిన సర్వసభ్యవేశంలో విజయనగరం సెంటర్ నూతన కార్యవర్గం ఎంపిక జరిగినట్లు కార్యదర్శి శ్రీ సి.వై.చింతామణి ఒక ప్రకటనలో తెలిపారు.

ఆ వివరాలు ఇలా వున్నాయి. అధ్యక్షులు – శ్రీ వద్దాది గోపాలరావు, కార్యదర్శి – శ్రీ సి.వై. చింతామణి, ఉపాధ్యక్షులు – శ్రీ యన్. శ్రీనివాస కుమారు, శ్రీమతి యస్. అనసూయమ్మ, సహాయ కార్యదర్శులు – శ్రీ సిహెచ్. త్రినాధరావు, శ్రీమతి యన్.వి. విజయలక్ష్మి, కోశాధికారి – శ్రీ పి. రాజేశ్వరరావు. కాగా, కార్యవర్గ సభ్యులు – సర్వశ్రీ..పి.సిహెచ్.వెంకన్న, కె.వి. రమణమూర్తి, యం.వి.జగదీష్, యన్. శ్యామలారావు, యస్.యన్.రామరాజు, టి.పి.సిహెచ్.బాలాజీరావు, యమ్. ప్రకాశరావు, యస్. జగదాంబ, జి. శమంతకమణి, కె.ఉమాదేవి ఎన్నికయినట్లు శ్రీ చింతామణి ఒక ప్రకటనలో తెలిపారు.

## సత్తెనపల్లిలో ముప్పాళ్ళ

సత్తెనపల్లిలో 2010 మే 20న రాత్రి 8 నుండి 9.30 దాకా బాబా సంకీర్తన శ్రీ పులిశెట్టి ఆదిశేషారావు గారింట్లో జరిగింది. శ్రీ ముప్పాళ్ళ రాధాకృష్ణమూర్తి బాబా సందేశాలపై ప్రసంగించారు. .

# మెహెర్‌బాబా ప్రవచనములు

# సంస్కారములు

– లక్ష్మి కృష్ణమూర్తి

మెహెర్‌బాబా ప్రేమికుల మధ్య జరిగే సంభాషణలలో తరుచు 'సంస్కారము' అనే పదం వస్తూంటుంది. బాబా చెప్పిన 'ప్రవచనాలు' 'గాడ్‌స్పీక్స్', 'లిజెన్ హ్యూమానిటీ' మొదలగు గ్రంధాలలో ఈ సంస్కారాలంటే ఏమిటి? అవి ఎలా ఉద్భవిస్తాయి. వాటివలన ప్రయోజనాలేమిటి? వాటిని వదిలించుకునే ఉపాయాలేమిటి? వదిలించుకోవలసిన అవసరమేమిటి? అనే విషయాలను బాబా చాలా వివరంగా, విపులంగా విశదీకరించారు.

మన దేశంలో మునులకు, ఋషులకు, మహార్షులకు కొదువ లేదు. ఏ మత ప్రవక్తలు కూడా సంస్కారముల గురించి ఇంత విస్తృతంగా పేర్కొనలేదు. ఎట్టి వేదాంతపరమైన గ్రంధాలలోను సంస్కారాల గురించి ఇంత చక్కగా వివరించలేదు.

మన వేదాంత గ్రంధమైన భగవద్గీతలో కృష్ణుడు విషయవాసనల గురించి అర్జునునకు భోదించాడు. అర్జునుడు మానవుని పాపం చేయడానికి కారణమేమిటి? అని అడుగగా కృష్ణుడు రజోగుణకారణముగా కామక్రోధాలు జనించి పాపం చెయ్యడానికి హేతువులవుతాయి అంటాడు.

అంటే మనం చేసే పనులకు మంచివైనా చెడువైనా కారణం పూర్వ జన్మ వాసనలు. కర్మ కాలింది, నీ కర్మ ఇలా ఉంది, పురాకృత కర్మ ఫలం, ప్రారబ్దము ఈ మాటలన్నీ మనవాళ్ళు ఎప్పుడో ఒకప్పుడు వాడుతూంటారు. మనం చేసే కర్మలు మన కిష్టమైనా కాకపోయినా వెనుక ఏదో శక్తి చేత బలవంతంగా చేయబడుతున్నట్లు కనిపిస్తుంది. ఒకసారి దుర్మాదాంధుడైన దుర్యోధనుడు కూడా నేను చేసే పనులు నా కిష్టం లేదు అయినా ఏదో ప్రేరణ నన్ను ఇలా చేసేలా చేస్తోందని అంటాడు. మనం ఈ జన్మలో చేసే పనులకు వెనుక జన్మల సంస్కారాలే కారణం.

సృష్టిలో మానవుడు బుద్ధి జీవి. మంచి, చెడు విచక్షణా జ్ఞానం కలిగిన ప్రాణి. మనసుతో ఆలోచించగలడు. జ్ఞానాన్ని పెంపొందించుకుని కనపడే ఈ ప్రపంచం యొక్క అనేక రహస్యాలను వెలికి తీసాడు. ప్రపంచాన్ని శాసించ గలడు. శాస్త్ర సాంకేతిక రంగాల లోనే కాక ఇతర రంగాలలోను అభివృద్ధిని సాధిస్తు నాగరిక ప్రపంచంలో తన ఉనికి చాటుకుంటూంటాడు.

మానవునిలోని చైతన్యం పూర్తిగా అభివృద్ధి చెందింది. అయినా తనలోని భగవంతుని





దర్శించలేకపోతున్నాడు. భగవంతుడెక్కడో కొండమీదో, గుడిలోనో ఉన్నాడని భావిస్తున్నాడు. దీనికి కారణం కూడా సంస్కారాల ఫలితమేనని మెహెర్‌బాబా అన్నారు.

సంస్కారాలు అంటే మన మనస్సుని అంటిపెట్టుకుని వున్న వదలని ముద్రలు (ఇంప్రెషన్స్). గత అనుభవాల వలన ఏర్పడిన మరకలు. మనం చేసే ప్రతి పని తాలూకు ప్రభావం మన మనసుపై ఓ ముద్ర వేస్తుంది. ఈ జన్మలో మనం చేసిన మంచైనా, చెడు అయినా అవి మరచి పోకుండా గుర్తుకు వస్తుంటాయి. అలాగే జన్మ జన్మలనుండి మనం వెంట తెచ్చుకున్న యీ ముద్రలు, సంస్కారాలే యీ జన్మలో మన ప్రవర్తనకు కారణాలవుతాయి.

ఒక కొబ్బరి మొలక నాటినపుడు పైకి ఎదుగుతూ క్రిందనున్న మట్టలను వదిలివేస్తుంది. (ఎండిపోయి రాలి పోతాయి). అది రాలిపోయాక మట్ట ఉన్న గుర్తు చెట్టు మీద ఉండిపోతుంది. చెట్టు పెద్దదయ్యాక దాని నుండి రాలిపోయిన మట్టల గుర్తులను మనం లెఖ్ఖపెట్టవచ్చు. అలాగే గత అనుభవాల తాలూకు గుర్తులు, గత జన్మలలోని మనం చేసిన పనులు తాలూకు వివరాలు – మంచివా ? చెడువా ? ఏదయితే అవి, మన మనసుపై ముద్రలుగా ఏర్పడతాయి.

**అవే సంస్కారాలు.**

ఇంద్రియ అనుభవాలు అనగా మాట్లాడిన మాటలు, చూసే ప్రతిచూపు, చేసే ప్రతి చేత, ప్రతి ఆలోచన మనలో కలిగే భావోద్రేకాలు అన్నీ మనసుని వాసన రూపంలో అంటి పెట్టుకుని ఉంటాయి. అలా ఒక జన్మలో ప్రోగు చేసుకున్న యీ వాసనలు లేక సంస్కారాలు మరు జన్మలో మనం ఎక్కడ పుట్టాలో ఎటువంటి వారికి పుట్టాలో, ఎటువంటి అనుభవాలు పొందాలో నిర్ణయిస్తాయి. మళ్ళీ ఆ అనుభవాలు పొందినపుడు తిరిగి సంస్కారాలు ప్రోగుపడతాయి. ఇదే జనన మరణాలకు హేతువు.

సృష్టి ప్రారంభంలోనే తొలి సంస్కారం ఉదయించినదని చెప్తారు మెహెర్‌బాబా. పరమాత్మ స్థితిలో భగవంతుడు నేనెవరు? అనే ప్రశ్నతోనే సృష్టి ప్రారంభమైనదని, తొలి రూపం వాయు రూపమని, దాని నుండి శిల,లోహ, వృక్ష, క్రిమి, జల చరాలు, పక్షి, జంతు సంతతుల తరువాత మానవునిగా రూపుదిద్దుకుంది. ఈ పరంపరలో వచ్చిన వారమే మనమంతా. అలా రాతి రూపం నుండి సంస్కారాలను పోగుచేసుకుంటూ యుగయుగాలుగా యాతనలననుభవిస్తూ మానవ రూపంలో అనుభవాలద్వారా మరిన్ని సంస్కారాలు సంపాదిస్తూ వాటిని అనుభవించడానికి జన్మలనెత్తుతూ పూర్తిగా భ్రాంతి వలలో చిక్కుకుని ఉన్నాము.

"భగవంతుడే సత్యం. ఉన్నది ఆ సత్య పదార్ధమే. అదే శాశ్వతమైనది. మిగిలిన దంతా శూన్యం, భ్రాంతిమయం అని మెహెర్‌బాబా స్పష్టం చేశారు. భగవంతుడిని ఓ

మహా సముద్రంగా ఊహించుకుంటే, కేవలం ఆ మహా సముద్రం మాత్రమే ఉంది. మరేమి లేదు. ఆ మహా సముద్రంలో మిలియన్ల కొలది నీటి బిందువులు కలిసి పోయి ఉన్నాయి కదా. అందులో ఏదైనా ఒక నీటి బిందువు బుద్బద రూపాన్ని పొంది **నేను బుడగను అనే భావం ఏర్పడడమే సంస్కారము**. వాస్తవానికి ఆ నీటి బిందువు సముద్రంలో ఓ భాగమే కదా. కానీ, ఎప్పుడయితే, ఆ నీటి బిందువు బుడగ రూపాన్ని పొందిందో, **నేను బుడగను** అనే భావం తలెత్తిందో, సముద్రం లోనుంచి తనను వేరు చేసుకుని **'నేను'** అనే అహం ఉదయించడమే సంస్కారము అని మెహెర్‌బాబా ప్రవచనాలలో నిర్వచించారు. ఆ బుడగ పగిలి పోగానే, తిరిగి సముద్రంలో అంతర్భాగమవుతుంది కదా. అలాగే పరమాత్మలోని జీవాత్మలమైన మనం పరమాత్మలోని భాగమే అని తెలిసినప్పటికి, మనం ఆ బుడగ మాదిరి వేర్పాటు భావంతో జీవిస్తూంటాము.

ఈ వేర్పాటు భావమే సంస్కారాలకు బీజం. బాబా తన ప్రవచనాలలో సంస్కారాలు రెండు రకాలు అని వర్ణించారు. అవి 1. సహజ సంస్కారాలు. 2. అసహజ సంస్కారాలు.

1. ఆత్మ భౌతిక పరిణామక్రమంలో అనగా రాయి, ఖనిజం మొదలైన రూపాలనుండి చైతన్యం పూర్తిగా వికసించి రూప పరిణామం యొక్క చివరి రూపమైన మానవరూపాన్ని చేరే వరకు ఆత్మ ఒక్కటొక్కటిగా అనేక రూపాలను ధరించి విడిచి వేయడం ద్వారా ఏర్పడిన సంస్కారాలే సహజ సంస్కారాలు.

2. మానవ రూపం పొందిన తరువాత చైతన్యం పూర్తిగా వికసించి మంచి, చెడు, ధర్మాధర్మాలు, యుక్తాయుక్తాలు ఎంచుకునే నేపథ్యంలో ఏర్పడేవి అసహజ సంస్కారాలు. అలా రెండు రకాల సంస్కారాలతో మానవ జన్మ ముడిపడి ఉంటుంది.

అలా మానవుడు ఘనీభవించిన భౌతిక సంస్కారాలు కలిగిన స్థూలదేహంతో తాదాత్మ్యం చెంది, దేహమే తానని భావిస్తూ దాని యందే స్పృహ కలిగి ఉంటాడు. అతనికి సూక్ష్మ మనోమయలోకం, బ్రహ్మలోకం యొక్క స్పృహ ఉండదు. కనిపించే యీ జగత్తు సత్యంగాను బ్రహ్మ మిధ్యగాను కనిపిస్తాయి. **నేను** యీ శరీరమే అనుకుంటాడు.

ఇట్టి భ్రాంతిలో చిక్కుకున్న మానవుడు గత జన్మలో సంపాదించుకున్న సంస్కారాలను ఖర్చుచేసేందుకు జన్మనెత్తుతూ ఆ ఖర్చుచేసే సమయంలోనే తిరిగి అనేకానేక సంస్కారాలు ప్రోగుచేసుకుంటూ, మరెన్నో సంస్కారాల భారంతో మరో జన్మ నెత్తుతూ, ఒక జన్మలో మంచి ధనవంతునిగా, మరొక జన్మలో నిరుపేదగా, ఒక జన్మలో మంచి ఆరోగ్యంతోను మరో జన్మలో అనారోగ్యంతోను, ఒక జన్మలో స్త్రీగాను, మరోక జన్మలో పురుషునిగాను ఇలా సంస్కారాలను అనుభవిస్తూ తిరిగి సంస్కారాలను ప్రోగుచేసుకుంటూ సుమారు 84 లక్షల జన్మలు మానవుడు ఎత్తుతాడు. చివరాఖరులో, ఎప్పుడయితే ఆతని సంస్కారాలు పలుచన అవుతాయో ఆ సమయంలో ఆతను ఆధ్యాత్మిక మార్గాన్ని





ఆశ్రయిస్తాడు. ఆనాటికి ఆతని భౌతిక సంస్కారాలు కరిగిపోయి సూక్ష్మ సంస్కారాలతో సూక్ష్మ ప్రపంచంలో స్థూల మనోమయ ప్రపంచానుభవం లేకుండా ప్రయాణిస్తాడు. అలా చివరకు సూక్ష్మ సంస్కారాలు కూడా కరిగిపోయి మనోమయ సంస్కారాలుగా మారి సూక్ష్మ, స్థూల ప్రపంచానుభవం లేకుండా ఉంటారు. వారే ఋషులు, మహర్షులు. వారికి భౌతిక, సూక్ష్మ ప్రపంచ స్పృహ ఉండదు. అప్పుడు క్రమంగా మానసిక సంస్కారాలు అదృశ్యమై గమ్యం చేరి భగవంతునిలో లీనమైపోతారు. భగవదనుభూతిని పొందుతూ అహంబ్రహ్మాస్మి స్థితిని చేరుకుంటారు. అనంత శక్తి జ్ఞాన ఆనందములను అనుభవిస్తారు. వీరే బ్రహ్మీభూతులు. విదేహముక్తులు. వీరికి ప్రపంచము ఛాయామాత్రమే.

ఇలా మూడు ప్రపంచాలలో తాదాత్మ్యంచెందేది ఆత్మ చైతన్యమేగాని ఆత్మకాదు. దీనికి కారణం సంస్కారాలు. అన్ని మిధ్యానుభవములను పొందిన ఆత్మ చైతన్యం **అహం బ్రహ్మోస్మి'** స్థితికి చేరుకునేలా చేసినవి యీ సంస్కారాలే.

ఇదంతా సంస్కార క్రీడ (బాలగోపాల భాస్కరరాజుగారు) అన్నారు.

మెహెర్‌బాబా మానవాళికి సందేశము (Listen humanity) అనే గ్రంథంలో సంస్కారాల నుద్దేశించి ప్రవచించారు.

నేను మీ మధ్యకు వచ్చినది మీ చేత దండలు వేయించుకుని హారతి యిప్పించుకునేందుకు కాదు. నేను మీ నుండి ప్రేమను మాత్రమే ఆశిస్తున్నాను, అని చెబుతూ భగవంతుని ఎడల ప్రేమ, గురువు పట్ల విధేయత మానవుడు తనంత తాను పొందలేడన్నారు. ఇక సంపూర్ణ ఆత్మార్పణ ఇంచుమించు అసాధ్యం. అయితే ఏం చేయ్యాలి? హృదయాన్ని పవిత్రంగా ఉంచుకోవడమే మార్గమన్నారు.

చేసే ప్రతి కర్మ మంచి అయినా చెడు అయినా మనసుపై దానికి సంబంధించిన సంస్కారాలను ముద్రిస్తుంది. ఇలా ప్రతి మానవుని మనసూ పోగు చేసుకుంటూ అంతలోనే మారిపోతూ ఉండే పెద్ద సంస్కారాల గిద్దంగిలా తయారవుతూంటుంది. ఏ వ్యక్తికి ఆ వ్యక్తికే ప్రత్యేకమైన సంస్కారాలుంటూంటాయి. అందువల్లనే ఏ వ్యక్తి మరొక వ్యక్తిలా ఉండడు. ఏ వ్యక్తి మరో వ్యక్తిలా ప్రవర్తించడు. ముఖ వర్చసు, ప్రవర్తన, తీరుతెన్నులు ఆలోచనలు ఇలా ఏ వ్యక్తికీ మరొక వ్యక్తితో పోలిక ఉండదు.

ప్రతి ఆత్మ, రాయి, లోహ, వృక్ష, జంతు రాజ్యాలగుండా పరిణామక్రమంలో అభివృద్ధి సాధించే యీ మానవ చైతన్యం ఆక్రమంలోనే లెక్క లేనన్ని కర్మలు చేస్తూ సంస్కారాలను ప్రోగు చేస్తుంది. ముఖ్యంగా కామ, క్రోధ, లోభ మోహ ద్వేష వికారముల వలన కలిగిన సంస్కారాల జిడ్డు పేరుకుపోయి మనసుని కప్పివేస్తుంది.

అలా మానవుపై ఆ సంస్కారాలను అనుభవించేందుకు జన్మలెత్తుతూ మళ్ళీ ఆ జన్మలలో చేసే కర్మల వలన తిరిగి సంస్కారాములను సేకరిస్తూ ఇలా జనన మరణ

చక్రములో బంధింపబడుతున్నాడు.

అయితే యీ సంస్కారాలు క్రమ క్రమమంగా కరిగిపోతూ స్థూల సంస్కారాలు సూక్ష్మ సంస్కారాలుగాను, సూక్ష్మ సంస్కారాలు మానసిక సంస్కారాలుగాను, మానసిక సంస్కారాలు కూడా నశించిపోయి భగవదైక్యం దొరుకుతుంది.

మానవుడు భగవదనుభూతిని కోరి సంస్కారాలను వదిలించుకునేందుకు చేసే ప్రయత్నంలో భౌతిక సన్యాసాన్ని స్వీకరించాలనుకుంటాడు. అది చాలా పొరపాటని బాబా చెప్తారు. అలా మానవుడు ఏకాంత జీవితాన్ని గడిపే ప్రయత్నంలో సంస్కార నిర్మూలనకు బదులు మర్నిన్ని సంస్కారాలు పోగుచేసుకునే ప్రమాదముంది. మనసు సంస్కారాలచే చుట్టబడి ఉండడం వలన మరణించినప్పటికీ స్వేచ్ఛ పొందలేదు. భౌతిక సన్యాసం, మతపరమైన బాహ్యాచారాల వల్లను హృదయం పవిత్రం కాదు. నీ మనసుకు నచ్చక పోతే పూజలు మొదలైనవి చెయ్యకపోడవమే మేలంటారు బాబా. ఆడంబరంగా గొప్ప కొరకు చేసే ఏ ప్రార్ధన భగవంతుని చేరదు. హృదయ భాషనే ఆయన వింటాడు. ఉపనాసంకూడా అలాంటిదే. నిరంతరం దేముని సన్నిధిలో మనసుని ఆలోచనా రహితంగా చేసేదే నిజమైన ఉపవాసం. విధేయతతో ప్రేమతో కాకుండా టైము ఎప్పుడవుతుందా అని ఆలోచిస్తూ చేస్తే అది నిరుపయోగమే.

**దీనివల్ల సంస్కార బంధాలు మరింత బిగుసుకుంటాయి.**

"తినకుండా ఉండడం వలన ఉపవాసమనే సంస్కారాలు ప్రోగు పడతాయి. ఏ పనిచేసినా చెయ్యక పోయినా నిద్రిస్తున్నా, మెలుకువగా ఉన్నా ఊపిరి పీల్చడం కూడా సంస్కారాలను సృష్టిస్తాయి. అంతులేని ఉపవాసాలు చేసినా, తలక్రిందులుగా వ్రేలాడినా, రాతిపై తలబ్రద్ధలు కొట్టుకున్నా సంస్కారాల నుండి నీ మనసుని వేరు చెయ్యలేవని" బాబా చెప్తారు .

భగవద్గీతలో కూడా కృష్ణుడు అకర్మ చేయడం కూడదన్నాడు. నీ ధర్మాన్ని నువ్వు నిర్వర్తించు. కర్మ చెయ్యకపోవడం కూడా బంధ హేతువే. అయితే ఏ పని చేసినా దానిని భగవదర్పితం చెయ్యమంటాడు.

మెహెర్‌బాబా "ఏ పని చేసినా చెయ్యకపోయినా సంస్కారాల బారినుండి తప్పించుకోలేనపుడు తినడం, త్రాగడం, కుటుంబపోషణ, ఇతరుల యోగక్షేమాలు చూడడం యివన్నీ మానవలసిన అవసరమేముంది? నీ భాధ్యతలను నీవు నిర్వరించడం నీ మార్గాన్ని నిరోధించవు. అయితే ఆ భాధ్యతల పట్ల నువ్వు పెంచుకునే అనురాగ బంధాలే నిన్ను అధోగతి పాలుచేస్తాయని మెహెర్‌బాబా స్పష్టం చేశారు. .

ఒకవ్యక్తి ఎంతకష్టపడినా తన కడుపు కూడా నిండేలా సంపాదించలేక పోతున్నానుడకుందాం. కుటుంబాన్ని కోల్పోయి దీన స్థితిలో ఉన్నా తనకు జరిగిన





నష్టాన్ని పట్టించుకోకుండా ఉన్నప్పుడు నిజంగా సన్యసించిన వాడగును. **"అదే నిస్సంగత్వం 'నిశ్చలతత్త్వం'** అనేది శంకరుని తత్త్వభోద.

"మనసుకు ఆలోచనలు లేకుండా చేసుకోవడమే నిజమైన ఉపవాసం. గాఢనిద్రా సమయంలో తప్ప ఆలోచనలు రాకుండా ఉండవు. ఏ పని చేస్తున్నా రాత్రి నిద్రపోతున్నప్పుడు కలల్లో కూడా ఆలోచనలు వస్తూంటాయి. గాఢనిద్రలో మనసు తాత్కాలికంగా విశ్రాంతి తీసుకుంటోందే తప్ప సంస్కారాలనుండి దూరమవడం ఉండదు" కావున నిరంతరాలోచనలో నిమగ్నమైన మనసుని అవతారునికి అంకితంచేసి ఆయన తలపులతో సాధ్యమైనంతగా రోజుగడిపి ప్రతి విషయాన్ని ఆయన యిచ్చుకు వదిలేస్తే తప్ప సంస్కారాలు ఏర్పడకుండా ఉండవు. నిరంతరం ఆయన సన్నిధిలో మనస్సు నుంచి, ఆయన ఆలోచనలతోనో ఆయనకు చెందిన పుస్తక పఠనంలో మరి ఇతరత్రా అవతారుని ఆలోచనలతో మన మనస్సు నిమగ్నం చేస్తే, మన మనసు ప్రశాంతంగాను నిశ్చలంగాను ఉంటుంది.

అందుకనే బాబా "హృదయాన్ని పరిశుద్ధం చేసుకోవడానికి, మనసు స్థిరముగా ఉంచుకోవడానికి పరమాత్ముని ఇచ్ఛకు బద్ధుడై ఉండి ప్రాపంచిక సాధారణ జీవితాన్ని గడపడమే శ్రేష్ఠమని సూచించారు.

"నీ ఆలోచనల వెనుకనున్న శక్తి నీ మనసులోని సంస్కారాల ప్రోద్భలమే. నీ పూర్వకర్మల కారణంగా సంస్కారాలు ఏర్పడ్డాయి. వాటివలన కర్మలు చేయడం. ఇలా నిరంతరం ఒకదానికొకటి అనుబంధంగా సాగుతూంటాయి.

**కర్మ యొక్క స్వభావం ఏమంటే అది ముఖ్యమైనా, అముఖ్యమైనా, ఇష్టమున్నా, కాక పోయినా, చేసే ప్రతి కర్మ, నీ మనసులో ముద్రింప బడుతుంది. జిడ్డు లేని మరకల వంటి తేలికైన సంస్కారాలు సులభంగా తుడిచివేయబడతాయి. కానీ కోపము, కామము, దురాశ, వీటి వలన ఏర్పడిన సంస్కారములు తుడిచిపెట్టుట చాలా కష్టము. అంటే కర్మలు సంస్కారాలను కలుగచేస్తాయి. సంస్కారాలు ఆలోచనలను పుట్టిస్తాయి. ఆలోచనలు కర్మల నాచరణలో పెట్టుటకు పురికొల్పుతాయి".**

బాబా ఈ సంస్కారాలను ఏర్పడకుండా ఏం చెయ్యాలో చెప్పున్నారు. "నీ హృదయాన్ని పవిత్రంగా చేసుకోవడానికి నీ ఆలోచనలను అనుసరించి చేసే చర్యలను గమనించు. కోపము, కామము, దురాశలతో కూడిన ఆలోచనలు కలిగినపుడు వాటిని గురించి కలత చెందకు. వాటిని నిరోధించే ప్రయత్నం చెయ్యకు. వాటిని ఆచరణలో పెట్టకు. ఆ ఆలోచనలను ఆచరించకుండా జాగ్రత్త వహిస్తూ వాటిని రానిమ్ము, పోనిమ్ము. నీ సంస్కారములచే ప్రేరేపించబడి కర్మలకు విచక్షణా జ్ఞానంతో తెలుసుకుని చేయడం

మేలు. వాటిని పట్టించుకోకుండా ఉండడం మరింత శ్రేష్టం.

కోపము, కామము, దురాశలలో కూడిన ఆలోచనలు మాటలలోను కర్మలలోను పెట్టకుండా వాటిని స్వేచ్ఛగా రానిమ్ము, పోనిమ్ము. అలా చేసినపుడు నీ మనసులోని సంస్కారములు కరిగి పోవనారంభించి తక్కువగా హానికరములవుతాయి. అలాకాక ఆ ఆలోచనలను బహిరంగముగాగాని, రహస్యముగా కాని ఆచరణలో పెట్టినపుడు ఆక్రియలో ఖర్చుపెట్టిన వాటికంటే కొత్త చెడు సంస్కారములు అధికముగా ప్రోగు చేసుకుంటావు. ఈ క్రొత్త సంస్కారములు నీ మనసులో ఇంకా లోతుగా స్థిరముగా నాటుకుంటాయి." "దివ్యప్రేమాగ్ని మాత్రమే అన్ని సంస్కారములను శాశ్వతముగ నాశనం చెయ్యగలదు. బురద నీరు గల పాత్రలో వేసిన పటిక బురదను పట్టి ఉంచినట్లుగా నా నామస్మరణమే నీ మనసులోని సంస్కారాలనే మలినాలను అణచి ఉంచగలదు. అందువలన కోపం వచ్చినపుడు లేక కామ పూరిత ఆలోచనలు వచ్చినపుడు వెంటనే బాబాను తలచండి. నా నామం నీ చుట్టూ తెరలా ఏర్పడి ఆలోచనలనే దోమలు రోద చేస్తూ నీ చుట్టూ తిరుగుతున్నప్పటికీ నిన్ను కుట్ట లేవు. ఆ విధంగా అనవసరమైన ఆలోచనలు అవసర చర్యలుగా మారకుండా అడ్డుకో గలవు. ఆ విధంగా క్రమంగా నేను నీ హృదయంలో నెలవై ఉండుటకు తగిన పవిత్రతను చేకూర్చగలవు".

ఇలా ఈ యుగావతారుడైన మెహెర్‌బాబా మనకు అభయమిచ్చారు. మన మనసుని అంటి పెట్టుకున్న సంస్కారాలు కొన్ని తేలికైనవి, కొన్ని లోతైనవి, మరికొన్ని మరింత కఠినమైనవి. సద్గురువుగాని, అవతారుడుగాని తనను ప్రేమించి ఆశ్రయించిన వారిని వారి వారి యోగ్యత ననుసరించి వారి వారి సంస్కారాలను రూపుమాప ప్రయత్నిస్తారు. ఆ ప్రయత్నంలో ఆయ సంస్కారాలను అనుభవించే అవకాశాన్ని కల్పిస్తారు. అవే మనకు పరీక్ష సమయాలు. బాబా బాధలను తన ప్రేమకు చిహ్నాలని చెప్పారు. తేలికైన సంస్కారాలననుభవించడానికై తేలికైన బాధలననుభవించాలి. ఎవరైనా మనలను తిట్టినా, నిందించినా మన సంస్కారాలు వారికి అంటుకుంటాయి అని చెప్పి, అందువలన బాధ పడవలసిన అవసరం లేదంటారు. జిడ్డు మరకలను వదలగొట్టడానికి గాఢమైన ద్రావణాలు వాడే విధంగానే అటువంటి సంస్కారాలను ఖర్చుపెట్టడానికి అటువంటి చికిత్స అవసరమవుతుంది. అలాగే మనలో పాతుకుపోయిన వాటిని తొలగించడానికి మనం చేసిన కర్మ ఫలాన్ని అనుభవించ వలసి ఉంటుంది. అయినా అవతారుని సన్నిధిలో ఉన్న మన బాబా ప్రేమికులకు చింతిచవలసిన పని లేదు. సంస్కారాల గురించి వ్యాకుల పడనవసరము లేదు. మన ప్రియతముని ప్రేమించవలసిన రీతిలో ప్రేమించ ప్రయత్నించడమే మన పని.





*మా మాటలు*

# కామారెడ్డి సెంటర్

అవతార్ మెహెర్‌బాబా కామారెడ్డి సెంటర్ 24వ వార్షికోత్సవం' శనివారం 1.05.2010న అవతార్ మెహెర్‌బాబా సెంటర్‌లో ఘనంగా జరుపుతున్నట్లు ఒక ప్రకటన తెలిపారు.

# పోతాయవలసలో

పోతాయవలసలో సెంటర్ 7వ వార్షికోత్సవం సహవాస్ 02.04.2010 ఉదయం 10 గం॥ నుంచి మ॥1.15 వరకు పోతాయవలస గ్రామంలో గల అవతార్ మెహెర్‌బాబా సెంటర్ సప్తమ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

డా॥ టి.పి.గాంధీ, విశాఖ ముఖ్య అతిథిగా విచ్చేసారు. శ్రీ కె. పల్లవరాజు శ్రీమతి ఎల్.ఉదయ ముఖ్యవక్తలుగా బాబా సందేశాలు వివరించారు.

శ్రీ కె.రామారావు (విజయనగరం) సప్త వర్ణ పతాకావిష్కరణ చేశారు. శ్రీ అఘోరపతిగారు 'పతాక' విశిష్టతను తెలియజేశారు. కమ్మని సంకీర్తనతో పసందైన ప్రసంగములతో తనివి తీరే నామస్మరణతో "సహవాస్" అందరినీ అలరించి బాబా సన్నిదానంకు చేర్పింది.

**- కె. పరమేశ్వరరావు, అధ్యక్షులు, శ్రీకాకుళం జిల్లా**

# వరుడు కావలెను

శ్రీ భైసా బాలాజీసింగ్, శ్రీమతి లక్ష్మీబాయి (మంచిర్యాల వారి కుమార్తె శాంతిబాయి- వయస్సు 22 సం,ఎత్తు- 5'.4" బి.ఇ.డి. పూర్తి చేసి ఎమ్.బి.ఎ. మొదటి సంవత్సరం చేయుచున్నది. రంగు తెలుపు. అలాగే, మా కుమారుడు - వధువు కావలెను చి॥ భైసా సంతోష్‌కుమార్ వయస్సు 24 సం॥, ఎత్తు 5'.5" డిగ్రీ పూర్తి చేసి సెల్‌పాయింట్ చేయుచున్నాడు. ఆదాయం నెలకు 10,000/-, రంగు - ఛామనఛాయ.

కులము రాజ్‌పుత్ (బొందిలీ), వశిష్ఠగోత్రము. అదే కులములకు చెందిన బాబా ప్రేమికుల కుటుంబం నుండి తగిన వధువు కావలెను. మా సెల్ నెంబర్- 9704753554.

# అఘోరపతి గారింట వివాహం

శ్రీ చాగంటి అఘోరపతి గారి మనుమరాలు చి.ల.సౌ. మెహెర్ శాంతి వివాహం చి. శ్రీకాంత్‌తో విజయనగరంలో 2010 మే 20న జరుపుతున్నట్లు పెండ్లి పత్రిక పంపారు

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

**ఈ** ప్రశ్న సబబైనదే, దీని జవాబు అంత తృప్తికరంగా ఉండదేమో. ప్రధమంగా, వీరికి మానసిక చికిత్సచేసి వీరికి నయం చేద్దామని కాదను కుంటాను. బాబా వీరితో గావించిన పనుల యొక్క ఉద్దేశ్యం, వీరిలో ఎవరికైనా ఏదయినా మంచి మార్పు కలిగితే అది స్వభావ సిద్ధంగా ప్రకృతి వల్లనే ఆ మార్పు జరిగివుంటుందని నేను భావించెదను. అయితే వ్యక్తిగతంగా వారి యెడల బాబాకు ఉన్న ప్రేమ యొక్క మహత్తర శక్తి వల్లనే ఆ అభివృద్ధి వారిలో గలగినదని చెప్పవచ్చును. ఏ మానవుడూ చూపలేని నిస్వార్ధమైన ప్రేమ బాబావారికి ఇచ్చేరు. ప్రేమ మహత్త్యము కలుగజేస్తుంది. బాబా మండలి వారిలో ఉన్న ఎక్కువమంది యొక్క ఊహతో నా అభిప్రాయము ఏకీభావము పొందుచున్నది. అది నా అంతర్వాణి యొక్క భావము. బాహ్యంగా ఐహికంగా వారు బాబా సాంగత్యం వలన పొందే లాభాల కంటే ఎక్కువగా ఏదో ఒక మహత్తర అధ్యాత్మిక మూలతత్త్వ కలాపములందు తమకు తెలియకుండానే వారిని పాల్గోనునట్లు చేసి బాబా తన పనికై వారిని ఈ విధంగా ఉపయోగించుకొని యుండవచ్చునని నాకు తోచుచున్నది. ఇదంతా వ్యక్తిగతంగా ఉన్న విశ్వాసం మీద అంతర్బుద్ధికి తోచిన దానిమీద ఆధారపడినది గాని, ఇదివరలో నేను వివరించినట్లుగా, బాబా తమ కార్య రహస్యములను విశదీకరించరు. అందువలన ఎవరయినా ఊహించవలసినదే కాని బాబా ఇట్లు చెప్పేరు అని ప్రమాణం చూపడానికి సాధ్యం కాదు. బాబా స్వయంగా వివరించి చెప్పేవరకు ఇంతకంటే ఊహాగానం చేయకుండా ఉండడం మంచిదనుకుంటాను.

(మూడవ అధ్యాయం సమాప్తం)

## నాల్గవ అధ్యాయము–సప్తమస్తు ఆశ్రమములు

ఒక వివరణము - బాబా యొక్క మస్తుల పని గురించి ముఖ్యముగా మస్తు ఆశ్రమముల గురించి వివరములు సేకరించుటలో ముందుగానే అసలు మస్తు ఆశ్రమం అంటే ఏమిటో, మస్తు ఆశ్రమం కానిదేమిటో గీతగీసి ఇదమిత్థమని చెప్పుట కష్టమని కనిపెట్టబడినది. బాబా భారత దేశములో చిన్నవి పెద్దవి అనేక పట్టణాలకి వెళ్ళేరు. ప్రతి చోట ఒకరినో ఎక్కువమందినో మస్తులను ఆయన వద్దకు తీసుకొని వచ్చేడివారు. బాబావారితో సన్నిహితంగా ఒక రోజో, ఒక వారమో లేక ఒక మాసమో లేక ఒక సంవత్సరమో గడిపేవారు. అందువలన ఈ వూరిలోగాని ఆపూరిలోగాని బాబాకు ఆశ్రమం ఉండేది అని చెప్పడం సమంజసం కాదేమో అనిపిస్తుంది.

అయినను, ఈ అధ్యాయంలో, ఏడు చోట్ల ఆశ్రమాలు నెలకొల్పబడినవి అని





నిర్ధిష్టంగా చెప్పబడుచున్నది. బాబా కావించిన మస్తు కార్యములబట్టి, వారి సాంగత్యము పొందుచుండిన మస్తుల సంఖ్యనుబట్టి, మిగతా భోపాల్, జైపూర్, లోనావలా ఇంకా ఇతర నగరములను వదలి వేసినా ఈ ఏడూ మాత్రం ఆశ్రమాలు అని చెప్పడానికి అర్హత కలిగి యుండెను. ఈ గ్రంధం వ్రాతప్రతి చూచిన బాబా మాత్రం ఇవే ఆశ్రమాలు అనీ మిగతావి కావు అని ఆయన ఏమీ అనలేదు. ఈ గ్రంధంలో కొన్ని ఆశ్రమాల గురించి ప్రత్యేకంగా వ్రాయబడి కొన్నిటి గురించి ఊరికే ఉదహరింప బడినది. ఎందుచేత నంటే మొదటి రోజుల్లో ఉండిన ఆశ్రమాల గురించిన వివరాలు తెలియక పోవడం వాటి దైనందిన కార్యక్రమ విశేషాలు మరచి పోవడం తటస్థించినది.

కొన్ని ముఖ్యమైన విషయాలు– అనగా, ఈ దైవోన్మత్తుల కోసం ఏర్పడిన కేంద్రాల వెనుకనున్న ఆద్యాత్మిక బలం. అసలు బాబా ఎందుకీ పని అంతా చేసేరో అది. సంపూర్ణ పరిపక్వతనందిన గురువునకు, తక్కువ స్ధాయిలో ఉన్న మస్తుల ఆధ్యాత్మిక శక్తులకు మధ్యనున్న దృశ్యాదృశ్య అన్యోన్య సంబంధము, ఇవన్నీ అంతరంగమునందు అనుభవం ద్వారా తెలిసికోవలసిందేకాని మాటలతో వర్ణించడానికి వీలులేని విషయాలు– అందుచేత ఈ గ్రంధమునందు వీటిని గురించి వివరించ ప్రయత్నించలేదు.

ఇటువంటి విషయాలు బాబాకి మస్తులకి సంబంధించినవి గావున వారికే వదలి వేయాలిగాని, ఒకవేళ బాబా వీటిని గురించి ఏదయినా చెప్పినా అది అర్ధం చేసుకునేందుకు మనకున్న సాధారణ బుద్ధి చాలదు. దానిని అధిగమించి అంతరంగాను భవం పొందాలిగాని అందులకు మన మేధాశక్తి చాలదు. మనకున్న తెలివి మనకున్న ఆధ్యాత్మిక సత్యము కాస్తా ప్రయోజనంలేని విధంగా వ్యయ పరుచుకునే కంటే అటువంటి ఒక భగవదున్మత్తుని జీవితంలో ఒక హంశం తీసికొని ఆ తదేక ధ్యానంలో దైవప్రేమలో వివశులమై తిన్నగా రెక్కలుకట్టుకుని అనంతాకాశంలోకి ఎగిరి ఆ సచ్చిదానంద ధామము చేరుటకు ప్రయత్నించడం శ్రేష్ఠ తరము.

**అజ్మీరు (ఫిబ్రవరి 1939)–** ఈ అజ్మీరు మస్తు ఆశ్రమం గురించి వ్రాయుటలో రెండు అనర్థాలేర్పడినవి. మొదటిది ఆశ్రమం ఉన్నపుడు నేను ఇండియాలో లేకపోవడం. రెండవది ఎవరినైతే అడిగి తెలిసికొని ఇది వ్రాయుటకు సంకల్పించినానో వారు సంగతులన్నీ మరచి ముఖ్యమైనవి మాత్రం జ్ఞాపకం ఉంచుకోవడం. అజ్మీరు ఆశ్రమం ఎక్కువకాలం పనిచేయకపోయినా అది వట్టి మామూలు ఆశ్రమమే అయినా బాబా మస్తుకార్యక్రమంలో దానికి ఒక ప్రముఖస్థానం ఉన్నది. ఈ ఆశ్రమం పెట్టినది లగాయతు బాబా పిచ్చివారితో చేసే మామూలు పనులు కాక మస్తులతో కొంత ఉన్నతస్థాయిలో పనిచేయడం ప్రారంభించిరి. అలాంటి వారిని కొంత మందిని బాబా మొదటిసారిగా ఈ ఆశ్రమంలో చేర్చుకున్నారు. రాహూరి ఆశ్రమంలో కొంతమంది మస్తులున్నారనుకోండి, కాని రాహూరి అసలు పిచ్చివారి కొరకు ఉన్న కేంద్రం కదా? మస్తులకని ప్రత్యేకంగా నెలకొల్పిన ఆశ్రమం మొదటి అజ్మీరులోనే. **సశేషం**

# జీవిత సభ్యత్వం

## 2010 ఏప్రిల్ - మే నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | మే 10 | నాగసరపు మెహెర్ విజయ కృష్ణ, నరసరావుపేట | రు. 1000.00 |
| 2. | మే 10 | పి. సుభాష్, గుంటూరు | రు. 1000.00 |
| 3. | మే 10 | పి.వి. రమణారావ్, బిలాస్‌పూర్, చత్తీస్‌ఘడ్ | రు. 500.00 |
| 4. | మే 10 | పి. సుధాకర్ వర్మ, హైదరాబాద్ | రు. 1000.00 |
| 5. | మే 10 | కె. గంగాధర్, నిజామాబాద్ | రు. 500.00 |
| | | **మొత్తం** | **రు. 4,000.00** |

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. ఒక్క పైసా కూడా పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించలేదు.
4. జీవిత సభ్యత్వం చెల్లించిన సభ్యులు తాము ఎప్పుడు పత్రిక వద్దని కోరితే, తక్షణం, వారు చెల్లించిన జీవిత సభ్యత్వం మొత్తం, వడ్డీ లేకుండా అసలు వాపసు ఇవ్వడమవుతుంది.
5. వార్షిక సభ్యత్వం రూ.100/- 5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.
   మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు

మా అడ్రస్: **ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**





# వివాహం

శ్రీమతి దాసరి సరోజ, రంవగౌడ్ గార్ల కనిష్ఠ పుత్రుడు, చి॥నరేందర్ గౌడ్ వివాహము చి॥ల॥సౌ॥ దీపారాణితో, పద్మశాలి భవన్, బాబా క్యాంప్, బెల్లంపల్లి లో 16.05.2010, ఆదివారం మ॥ 12.15 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# వరుడు కావలెను

వధువు వివరములు- సి.హెచ్. సుహాసిని, వయస్సు- 25 సం॥లు. చదువు- బి.ఏ. ఎత్తు-5.4, పద్మశాలి, కలర్- ఫేర్, ప్రస్తుతం ఒక ప్రైవేటు స్కూలులో కంప్యూటర్ టీచర్‌గా పని చేయుచున్నది. మనస్సులోని మాట- వరుడు ఎద్దైన ఉద్యోగం ఉండి మంచి మనస్సు కలిగివుండవలెను. బాబా ప్రేమికుడై ఉన్న మరి సంతోషం, బిజినెస్‌లో స్థిరపడి ఉన్న చాలు. కలర్ ఫేర్‌గా ఉన్నయెడల మంచిది. ఇట్లు- సి.హెచ్. వి. దాస్ - 99665 59479, కార్యదర్శి, మెహెర్‌బాబా సెంటర్, రామాయంపేట-- 502101. మెదక్ జిల్లా.

# వైద్యశిబిరం పెరికీడులో

అవతార్ మెహెర్‌బాబా పేరికీడు సెంటరు నందు, సో॥ డా॥ ఇ.ఎస్.ప్రబాకర్, విజయవాడ నుండి వచ్చి 27.04.2010 మంగళవారం ఉదయం 10 గంటల నుఇడి సాయంత్ర్ 3.30 వరకు, ఉచిత వైద్య సేవా శిబిరము నిర్వహిఇచి, గ్రామ ప్రజలకు అవసరమైన పరీక్షలు చేసి, ఉచితముగా మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమములో 70మంది గ్రామస్తులు వైద్య సహాయము పొందిరి. మండు వేసవిలో ఎంతో శ్రమకు ఓర్చి, వైద్య సేవచేసిన సో॥ డా॥ ఇ.ఎస్.ప్రబాకర్ గారికి, అవతార్ మెహెర్‌బాబా పేరికీడు ప్రేమికులు అనేక జైబాబాలు తెలుపుచున్నారు. - ఆర్. సింహాచలం, సెక్రటరీ

# తగరపు వలసలో బాబా సహవాస్

విశాఖపట్నానికి సమీపంలో గల తగరపువలస బాబా సెంటర్‌లో ఏప్రిల్ 18న బాబావారి సహవాస్ ఘనంగా నిర్వహించారు.

మెహెర్‌బాబా నిలువెత్తు చిత్రపటాన్ని శ్రీ తిరుపతి శర్మ ఆవిష్కరించారు. శ్రీమతి ఉష, విశాఖ, మెహెర్‌బాబా సందేశాలపై ప్రసంగించారు.

శ్రీ సి.వై. చింతామణి, విజయనగరం, శ్రీ రమణ (పండుగమ్మ), హైదరాబాద్ సెంటర్ కార్యదర్శి మెహెర్‌బాబా గీతావళి ఆలాపించారు. శ్రీ జగన్నాధం వందన సమర్పణ చేశారు.